

5వ పేజీలో...

మంచినీటి సమస్య ఉందా ? 08744-241950 నెంబర్‌కు ఫోన్ చేయండి

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్


# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శనివారం 22, ఫిబ్రవరి 2025 16 పేజీలు


## ఏజెన్సీలో.. జివర్తి బ్రాండ్ దందా

### వెంకటాపురం కేంద్రంగా కల్తీ విత్తనాలు

భద్రాచలం నియోజవవర్గ పరిధిలోని ములుగు జిల్లాకు చెందిన వెంకటాపురం, వాజేడు మండలాల పరిధిలోని గ్రామాల గిరిజన రైతాంగాన్ని "జి వర్తి బ్రాండ్" నిలువునా ముంచిన విషయం తెలిసిందే. హైటెక్ మొక్కజొన్న కంపెనీ విత్తనాలను వినియోగించిన నిరుపేద నిరక్షరాస్య ఆదివాసీలు తీవ్రంగా నష్టపోయారు. దశాబ్దాల కాలంగా ఇక్కడే తిష్ఠవేసి.,తన పలుకుబడితో అక్రమ వ్యాపార సామ్రాజ్యాన్ని నలుదిశలా విస్తరించుకుని రాజ్యమేలుతున్న ఓ బలవంతుడి దురాశకు బలైపోయారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే దాన్లోకి "కప్పటడుగులు" వేసి పబ్బం గడుపుకునే సార్ ఎంతకైనా తెగిస్తారనే పేరున్నది. ఈ క్రమంలోనే అతని ద్వారా సరఫరా చేయబడ్డ "హైటెక్-సింగెట్ అనే రెండు కంపెనీల" మొక్కజొన్న సీడ్ విఫలమైంది.

ప్రభాతవార్త ప్రతినిధి-భద్రాద్రికొత్తగూడెం జిల్లా


- నిండా ముంచిన మొక్కజొన్న
- గిరిజన రైతు శ్రమతో కోట్లు గడించిన ఘనుడు
- ఐసిఏఆర్ నిబంధనలన్నీ బుట్టదాఖలు
- అక్కరకు రాని అగ్రిమెంట్లు
- ఖమ్మం జిల్లాకు చెందిన ఓ సీనియర్ మంత్రినీ బద్‌నాం చేస్తున్నారట
- పట్టించుకోని ప్రభుత్వ పాలనాంగాలు
- అలవాటుగా మారిన అక్రమాలు
- కేంద్ర మార్గదర్శకాలు ఏమాయ్యాయి

ఎకరాకు 4టన్నులు దాటిపోతుందని నమ్మబలికి, ఆదివాసీలను నిలువునా ముంచారు. ఒక్కో కండెకు గరిష్ఠంగా 20 గింజలు కూడా రాలేదని, ఒక ఎకరపు సాగుకు తమకు రూ.50వేల దాకా ఖర్చయిందని, అందువల్ల 1.50లక్షల పరిహారం

2వ పేజీలో...











2వ పేజీలో...

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు.. పకడ్బందీ ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఎమ్మెల్సీ ఎన్నికలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్‌లు

ఖమ్మం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై జిల్లాల కలెక్టర్ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి పాల్గొన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి, పోలింగ్ సిబ్బంది, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాల ముద్రణ, పోస్టల్ బ్యాలెట్ జారీ, పోలింగ్



5వ పేజీలో...

## దివ్యాంగ బాలల ఉజ్వల భవిష్యత్‌కు భవిత కేంద్రాలు తోడ్పాటు

- కొత్తగూడెం, పాల్వంచలోని భవిత కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

కొత్తగూడెం, ఫిబ్రవరి 21 – ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లానందు కొత్తగూడెం రైటర్ బస్తీలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లల వనరుల కేంద్రాన్ని (భవిత) జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సందర్శించారు.అన్ని రకాల వైకల్యాల గల పిల్లలకు కావలసిన ఉపకరణాల గురించి భవిత సిబ్బందిని అడిగి తెలుసుకోవడం జరిగింది, స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్, ఆడియాలజిస్ట్ అవసరాన్ని, జిల్లాలో నిర్వహిస్తున్న సమ్మిళిత విద్యా విధానం గురించి ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ యస్. కె. సైదులు

# ఏజెన్సీలో "జి.వర్తి బ్రాండ్" దందా

(మొదటి పేజీ తరువాయి..)

ఇవ్వాలంటూ.,గిరిజన సంఘ నాయకులు కోర్స నర్సింహమూర్తి నేతృత్వంలో ఆ ములుగు జిల్లాలో ఉద్యమం ఉధృతరూపం దాల్చుతున్నది. అయినా అటు "జివర్తి బ్రాండ్" నుంచి గానీ, కంపెనీ వైపునుంచి గానీ ఉలుకూ పలుకూ లేకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనంగా కనిపిస్తున్నది. ఇదే సమయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు ఏజన్సీ మండలాల్లో సయితం వీరి మోసాలు బయటపడుతున్నాయి. ఇక్కడా అదే పరిస్థితి. విత్తన వైఫల్యంతో రైతులు అల్లాడిపోతున్నారు. పెద్దఎత్తున సాగుచేసిన ఆ బాధితులు దిక్కుతోచక రోదిస్తున్నారు. సమాధానం చెప్పే దిక్కులేదు. పట్టించుకున్న నాధుడు లేడు.

### అగ్రిమెంట్లతో వడ్డీల మీద వడ్డీలు

అక్రమ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకుని నియంత పాలన సాగిస్తున్న ఆ "బ్రాండ్" పెద్దలు.,రైతులతో ముందుగానే అగ్రిమెంట్లు కుదుర్చుకుంటారు. చూడ్డానికి ఈ బాండ్లు కంపెనీ తరఫున ఉన్నట్లున్నా.,ఇందులో "జి బ్రాండ్" ప్రయోజనాలే అధికంగా ఉంటాయి. కంపెనీ తరఫున ఏజంట్‌గా వ్యవహరిస్తూ, పెట్టుబడులన్నీ సారే చూసుకుంటారు. వడ్డీలకు వడ్డీలు నడ్డి విరిచి మరీ వసూలు చేస్తారు. ఎవరైనా ప్రశి ్నంచే సాహసం చేస్తే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోని ఖమ్మం జిల్లాకు ఓ సీనియర్ మంత్రి పేరు వాడుకుంటాడు. ఆ మంత్రికి తాను సన్నిహితుడనని, తనెంత చెబితే అంతేనని, అందువల్ల అన్నీ మూసుకుని చెప్పినట్లు వినాల్సిందేనంటూ బెదిరిస్తున్నాడనే ఆరోపణలున్నాయి. ఈ అక్రమ వ్యాపారంతో అవినీతి ఆస్తుల్ని ఇబ్బడిముబ్బడిగా పెంచుకున్న ఆ "జిబ్రాండ్" ఆగడాలకు అంతూపొంతూ లేకుండా పోతున్నది. ఎరువుల దగ్గర్నుంచి అన్నీ ఈయనే సమకూరుస్తారు. ఇందులోనూ వడ్డీలు గుంజి దోచుకుతింటున్నాడనే ప్రచారం ఉన్నది.

### అమలు కాని ఐసిఎఆర్ నిబంధనలు

నిజానికి దేశంలోని ఆదివాసీ ప్రాంతాల్లో వారి వ్యవసాయ అవసరాలకోసం ఇండియన్ క్రాప్ అండ్ అగ్రికల్చర్ రీసెర్చ్ (ఐసిఎఆర్) వారు సమగ్ర విధానాన్ని రూపొందించారు. 90శాతానికి పైగా మారుమూల గ్రామాల్లో నివసించే గిరిజన రైతులు-వారి వ్యవసాయ విధానాలకు శాస్త్రీయ సాయాన్ని అందించడం దీని ప్రధాన ఉద్దేశ్యం. ఇందులో "ట్రైబల్ సబ్ ప్లాన్" పేరుతో అనేక సూచనలు రూపొందించారు. 2011-2012 నుంచి 2013-2014 ఆర్థిక సంత్సరాల కాలపరిమిలో ఈ డ్రాఫ్టుకి ఒక రూపం కల్పించారు. ఇక్కడ వీళ్ళు ఏం చెబుతారంటే.,ఏజన్సీలో నివసించే ఆదివాసీలు సహజంగా నిరక్షరాస్యులే కనుక, వారికి బాహ్యప్రపంచం తెలియదు కనుక, వారి వ్యవసాయ విధానాలను ప్రభుత్వాలు, ప్రభుత్వ ఏజన్సీలు వెన్నుదన్నుగా ఉండాలని పొందుపరిచారు. ముఖ్యంగా ఏదేని "విత్తన సరఫరా" విషయంలో నాణ్యత దక్కేలా బాధ్యత తీసుకోవాలని, ఇందుకు కట్టుదిట్టమైన చర్యలు ఉండాలని అందులో సూచించారు. అంతేకాదు అమాయక గిరిజనుల వ్యవసాయానికి సంబంధించి పెట్టుబడులు, దళారీల బెడదనుంచి రక్షించడం, ఇవన్నీకూడా జాగ్రత్తగా మానిటరింగ్ చేయాలని కరాకండిగా ఆ డ్రాఫ్టులో షరతులు విధించారు.

దీన్తోపాటుగా క్వాలిటీ ఆఫ్‌సీడ్ (సీడ్‌బిల్లు-2004), రీప్లేస్‌దిసీడ్ ఏక్ట్-1968 వంటి చట్టాలుకూడా గిరిజన వ్యవసాయం తద్వారా వారి ఆర్థిక స్వావలంబన సాధనపై ప్రభుత్వాలు చాలా నిబద్ధతగా ఉన్నాయి. కానీ "జి.వర్తి బ్రాండ్" కోరల్లో చిక్కు కున్న ఏజన్సీ వ్యవసాయం మాత్రం భ్రష్టుపట్టిపోతున్నది. ఇలాంటి దగాకోర్ దళారీలపై ప్రభుత్వం ఓ కన్నేసి, అరాచకాలను అడ్డుకోవాలని గిరిజన సమాజమంతా కోరుతున్నది.

# పల్లెప్రకృతి వనంలో జామాయిల్ చెట్లు మాయం

**- అంతా కార్యదర్శి కనుసన్నల్లోనే .?**

**- లక్ష రూపాయలకు పైగా విక్రయించినట్లు ప్రచారం**

**- ప్రత్యేక అధికారుల పాలనలో పంచాయతీ ఖజానా ఖాళీ**

**- జిల్లా కలెక్టర్ స్పందించాలని గ్రామస్తుల వేడుకోలు**

**చంద్రుగొండ, ఫిబ్రవరి 21 - ప్రభాతవార్త:** "కంచే చేను మేస్తే..." ఎవరూ గుర్తు పట్టలేరన్న చందంగా ఉంది ఇక్కడ పరిస్థితి. ఎందుకంటే పంచాయతీలో ఎక్కడ ఏ పనులు జరగాలన్నా, ఎక్కడ ఏముందో అన్ని పంచాయతీ కార్యదర్శికి అవగాహన ఉంటుంది. కార్యదర్శికి తెలియకుండా పంచాయతీలో ఏ పనులు జరగవు. అయితే ఇక్కడ మాత్రం పంచాయతీ కనుసన్నల్లోనే అక్రమాలు జరిగాయని పంచాయతీ ప్రజలు ఆరోపిస్తున్నారు. సర్పంచ్‌ల పాలన ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలనలో నడుస్తున్న పంచాయతీల్లో సదరు అధికారుల పర్యవేక్షణ కొరవడంతో పంచాయతీ కార్యదర్శులు ఇలా చేతివాటం ప్రదర్శిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఆహ్లాదాన్ని కలిగించేందుకు ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాల్లో నాటిన చెట్లు ఇప్పుడు మాయమైపోతున్నాయి. వందలు కాదు వేలు కాదు ఏకంగా లక్ష రూపాయలకు పైనే విక్రయించి సొమ్ము చేసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించాలని ప్రజలు కోరుతున్నారు... ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి..





చంద్రుగొండ మండలంలోని పల్లె ప్రకృతి వనంలో ఉన్న జామాయిల్ చెట్లు మాయమైన ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. మండలంలోని మేంజర్ పంచాయతీ అయిన చంద్రుగొండలో ఉన్న పల్లె ప్రకృతి వనంలో ఉన్న లక్ష రూపాయలు పైగా విలువ చేసే జామాయిల్ చెట్లు గత రెండు రోజుల క్రితం పట్టపగలు నరికి ట్రాక్టర్‌లో లోడ్ చేసుకొని వెళ్లినట్లు సమాచారం. చంద్రుగొండ పంచాయతీలో రెండు పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేయగా అప్పట్లో ఆ ప్రకృతి వనాల చుట్టూ జామాయిల్ చెట్లు నాటించారు. అవి ప్రస్తుతం పెద్ద పెద్ద సైజులో వచ్చిన చెట్లను పంచాయతీ కార్యదర్శి, గుమస్తాలు గుట్టుచప్పుడు కాకుండా మండలంలోని జామాయిల్ కొనే వ్యాపారికి అమ్మినట్లు తెలుస్తోంది. ఈ చెట్లను గ్రామస్తులకు తెలియకుండా అమ్మినట్లు కొందరు ఆరోపిస్తున్నారు. ఈ విషయాన్ని 'ప్రభాతవార్త' కు సమాచారం అంజేయడంతో పల్లె ప్రకృతి వనాన్ని వెళ్లి చూడగా క్కడ నాలుగు వైపులా నాటిన జామాయిల్ చెట్లను నరికిన మొదలు దర్శనమిస్తున్నాయి. ఇంకాస్త లోతుగా అధ్యయనం చేయగా ఈ తతంగం అంతా పంచాయతీ గుమస్తా నుంచి ప్రత్యేక అధికారి వరకు తెలిసే జరిగినట్లు సమాచారం. దీంతో బయటికి పొక్కిన సమాచారం తెలుసుకుఉన్న ప్రత్యేక అధికారి చేసిన తప్పులు సరిదిద్దుకొని అందుకు చలానా కట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇకపోతే ప్రభుత్వం భూముల్లో ఉన్న జామాయిల్ చెట్లను వేలంపాట వేయాలంటే బహిరంగానే పత్రిక ప్రకటనల ద్వారా తెలుపుతారు. అందులో కావలసినవారు వేలంపాట పాడి ఆ చెట్లను దక్కించుకొని పాడిన రుసుమును ప్రభుత్వానికి చెల్లించిన తర్వాతనే నరకడం జరుగుతుంది అలాంటిది గుట్టు చప్పుడు కాకుండ లక్షల విలువచేసే జామాయిల్ చెట్లను అమ్మడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పంచాయతీని కాపాడవలసిన కార్యదర్శులే కాసులకు కక్కుర్తి పడి పంచాయతీ ఖజానాను కాజేస్తున్న కార్యదర్శికి సహకరిస్తున్న ప్రత్యేక అధికారికి అంత తెలిసి జరుగుతున్నట్లు మండలంలో ఆరోపణలు బలంగా వినబడుచున్నాయి. మండల కేంద్రంలోనే ఇంత జరుగుతుంది అంటే మండలంలోని మారుమూల గ్రామపంచాయతీలలో ఇంకెంత జరిగిందో, ఈ ప్రత్యేక అధికారుల పాలనలో నీ అక్రమాలు చెప్పనవసరం లేదు అనుకుంటా. అయినా మండల కేంద్రానికి నెలలో... ఒక్కటి రెండుసార్లు జిల్లా కలెక్టర్ నుండి జిల్లా అధికారులు వరకు వస్తూ పోతున్న కూడా మండల కార్యాలయానికి కుత వేటు దూరంలో పైగా పట్టపగలు జామాయిల్ చెట్లను వ్యాపారులకు అమ్ముతున్నారు అంటే ఇంకా పంచాయతీలో మరేన్ని నిధులు గోల్మాల్ చేశారో తెలియాలంటే గతంలో పని చేసిన కార్యదర్శి బదిలీపై వెళ్తున్న సమయంలో 38 లక్షల పైగా ఉన్న పంచాయితీ ఖజానా ప్రస్తుతం పై ఎనిమిది లక్షలు కూడా లేనట్లు విశ్వాసనీయ సమాచారం. ఇప్పటికైనా కలెక్టర్ సార్ కాసింత సేపు మండలం పై కన్నేసి చూస్తే పంచాయతీలో జరిగిన అవినీతి. మరియు నిధులు గోల్మాల్ కళ్లకు కట్టినట్టుగా బయ టపడునున్నాయి.. అక్ర మసంపాదనకు పాల్పడుతున్న అధికారుల పై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ ప్రజలు ముక్తకంఠంతో కోరుచున్నారు త్వరలోనే పంచాయితీలో జరిగిన అవినీతి, నిధులు గోల్మాల్ పూర్తి ఆధారాలు వరుస కథనాలతో మీ ప్రభాత వార్తలో మీ ముందుకి.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి..)

కేంద్రాలలో అవసరమైన వసతులు, వెబ్ కాస్టింగ్, డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాల వద్ద ఏర్పాటు, పోలీస్ బందోబస్తు, తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదీర్ఘంగా చర్చించి జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు 24 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సిబ్బందిని నియమించి అవసరమైన శిక్షణ అందించామని అన్నారు. పోలింగ్ ముగిసిన తరువాత బ్యాలెట్ బాక్స్ లను నేరుగా నల్గొండ తరలించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు.ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు అందుబాటులో ఉన్నాయని, పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు. పోలింగ్ నాడు ప్రతి రెండు గంటలకు రిపోర్ట్ అందించేలా వ్యవస్థ సిద్ధం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బందోబస్తుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఈ వీడియో సమావేశంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

**విషాదంలో కుటుంబ సభ్యులు**

**ఖమ్మం క్రైమ్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**



భద్రాచలం సమీపంలోని ఏకపాక కు చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థిని యోగా నందిని (16) శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేట్ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న యోగా నందిని హాస్టల్ గదిలో చున్నీతో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై కుటుంబ సభ్యులు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగాయి. జరిగిన ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# నరేంద్ర మోడీ బడా బాబుల కోసం పనిచేస్తున్నారు

**టి యు సి ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యం**

**ఖమ్మం ఫిబ్రవరి 21, ప్రభాత వార్త:**

దేశ ప్రధాని నరేంద్ర మోడీ బడా బాబుల కోసం పనిచేస్తున్నారని టి యు సి ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యం అన్నారు. తెలంగాణ ప్రగతిశీల హమాలీ మిల్ వర్కర్స్ యూనియన్ నాలుగవ రాష్ట్ర మహాసభల రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ప్రారంభానికి ముందు రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రం నుండి మున్సిపల్ కార్పొరేషన్ మీదుగా సరిత సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సుత్తి కొడవలి గుర్తుగా ఉన్న అరుణ పతాకాన్ని సంఘం రాష్ట్ర అధ్యక్షులు సి వెంకటేష్ ఆవిష్కరించి మహాసభలను ప్రారంభించారుఈ రాష్ట్ర సభలకు సంఘం అధ్యక్షులు సి వెంకటేష్ అధ్యక్షత వహించగా ముఖ్య వక్తులుగా: కే సూర్యం టి యు సి ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , డి శ్రీనివాసరావు తెలంగాణ ప్రగతిశీల హమాలీ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. వక్తలుగా, టి యు సి ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జి రామయ్య, టి యు సి ఐ రాష్ట్ర నాయకులు ఆవుల అశోక్, యాకుబ్ షావలి, ఎస్ కిరణ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# టీ జె ఎస్ ఖమ్మం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రత్యేక ప్రతినిధి, ఖమ్మం ప్రభాతవార్త**

తెలంగాణ జన సమితి జిల్లా కమిటీ నగర నూతన కార్యవర్గాలను శుక్రవారం ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి గోపగాని శంకర్రావు సమక్షంలో ఎన్నుకున్నారు. జిల్లా నగర కమిటీలతోపాటు నియోజకవర్గ మండల స్థాయి నూతన కమిటీలను కూడా ఎన్నుకున్నారు. జిల్లా నూతన అధ్యక్షులుగా షేక్ సర్దార్ హుస్సేన్ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా బబట్టు రాజేందర్ నాయక్ ఎన్నికయ్యారు. అదేవిధంగా ఖమ్మం నగర అధ్యక్షులుగా బెల్లంకొండ నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా షేక్ మొహమ్మద్ పాషా ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన జనరల్ బాడీ సమావేశంలో రాష్ట్ర నాయకులు గోపగాని శంకర్రావు మాట్లాడుతూ శంకర్రావు మాట్లాడుతూ డాక్టర్ కోదండరాం ఆదేశాల మేరకు పార్టీని బలోపేతం చేసేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు నూతనంగా ఎన్నికైన నాయకులకు ఆయన ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు, పార్టీలో కీలక పాత్ర ఇచ్చి ప్రజలకు సేవ చేసే పార్టీని విస్తరింప చేసే అవకాశాన్ని కల్పించిన కోదండరాంకు శంకర్రావు కృతజ్ఞతలు తెలిపారు.

# జనక్ ప్రసాద్ పై బి ఎం ఎస్ ఆరోపణలను ఖండన

## ఐ.ఎన్.టి.యు.సి నేత రజాక్



*సత్తుపల్లి ఫిబ్రవరి 21 ప్రభాత వార్త*

కార్మికపక్షపాతి ఐ.ఎన్.టి.యు.సి నాయకులు జనక్ ప్రసాద్ పై బి ఎం ఎస్ నాయకులు విమర్శించడం సరికాదని దాన్ని మానుకోవాలని ఐ.ఎన్.టి.యు.సి అధ్యక్షులు సంజీవరెడ్డి , జనప్రసాద్ ఆదేశాల మేరకు సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ సూచనల మేరకు కొత్తగూడం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ శుక్రవారం సత్తుపల్లిలో నిర్వహించిన పత్రిక సమావేశంలో ఖండించారు. ఈనెల 12 న జరిగిన ఏబీకేఎంఎస్ సమావేశంలో చివరి రోజున , కేంద్ర బొగ్గు శాఖ మంత్రి వర్యులు జి.కిషన్ రెడ్డి సమక్షంలో సీఎం పిఎఫ్ నిధులలో రూ. 1390.25 కోట్లు డిహెచ్ఎఫ్ఎల్ (దివాన్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) పెట్టుబడి పెట్టగా 663.58 కోట్లు తిరిగి రాగా రూ . 727.27 నష్టాల పేరుతో తిరిగి చెల్లించకపోవడం దానిలో జరిగిన అవకతవకల గురించి ప్రస్తావిస్తూ బీ.ఎం.ఎస్ లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ మరియు సోనియా గాంధీ అల్లుడు రాబర్ట్ వాద్రా పై చేసిన అసత్య ఆరోపణలను విషయం అన్ని ప్రతికలలో ప్రచురించ బడిందని ఆ విషయం తెలుసుకొని మాట్లాడాలని మాధవ నాయక్ కి చూచించారు.2019 నుండి ఈ రోజు వరకూ కేంద్రం లో అధికారంలో బీజేపీ ప్రభుత్వమే అని ఇన్ని రోజులు ఎందుకు సీబీఐ దర్యాప్తు చేయలేదో కార్మిక లోకానికి తెలియ చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థకి రాష్ట్ర ప్రభుత్వం 35 వెల కోట్లు బకాయిలు ఉందని అన్నారని అది పోయిన కేసీఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందని కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేదని తెలుసుకొని మాట్లాడాల నీ రజాక్ సూచించారు.సింగరేణి సంస్థ లో కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనాల గురించి మాట్లాడిన మాధవ నాయక్ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం జనక్ ప్రసాద్ ని తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి ఛైర్మన్ గా నియమించిన వెంటనే రాష్ట్రం లో ఉన్న 1.25 ( ఒక కోటి 25 లక్షల ) లక్షల మంది కి సంబందించిన 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ వేతనాల పెంపు కోసం నిర్విరామంగా కృషి చేస్తున్నారని రాబోయే అతికొద్ది కాలంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకే కాకుండా రాష్ట్రంలో ఉన్న ఒక కోటి 25 లక్షల మంది వేతనాలు ఆశాజనకంగా పెరుగనున్నట్టు తెలిపారు . దేశంలోనే ఎక్కడా లేని విధంగా సింగరేణిలో లాభాల వాటా నుంచి 5000 రూపాయలు కాంట్రాక్ట్ కార్మికులకు ఇప్పిచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం మరియు ఐ ఎన్ టి యు సి జనక్ ప్రసాద్ అని గుర్తు చేశారు . తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక సింగరేణి కార్మికుల కోసం అనేక హామీలు నెరవేర్చామని ముఖ్యంగా కోటి రూపాయల ప్రమాద బీమా , నూతన బొగ్గు గనుల ప్రారంభం , స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు , నూతన నియామకాలు , పెండింగ్ లో ఉన్న వయోపరిమితి పెంపు , నూతన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ , బీసీ లైసెనింగ్ ఆఫీసర్ నియామకం , కాంట్రాక్ట్ కార్మికుల నలభై లక్షల ప్రమాద బీమా ఇతర అనేక హామీలు నెరవేర్చమని త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఐ.ఎన్.టి.యు.సి జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి మరియు సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో కార్మికుల సొంత ఇంటి కల , పెరిక్స్ పై ఆదాయ పన్ను మాఫీ హామీలు నెరవేరుస్తామని ఐ ఎన్ టి యు సి యూనియన్ ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని వైస్ ప్రెసిడెంట్ రజాక్ మరియు ఐఎన్టీయూసీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి నాయకులు గౌస్ , చెన్నకేశవరావు , తీగల క్రాంతి కుమార్ , సీతారామరాజు , రామారావు , బాలాజీ , నాగేశ్వరరావు , కోటి , సురేష్ , ఐ వి రెడ్డి , చాంద్ , రఫీ , రామచందర్ , యాకూబ్ , మోహన్ , మురళి , నాగేందర్ , శ్రీధర్ , బాలకృష్ణ , రాము , ఉపేందర్ రెడ్డి ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మండలంలో అదనపు కలెక్టర్ విస్తృత పర్యటన

*పెనుబల్లి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త*

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ శుక్రవారం పెనుబల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాన్ని శ్రీజ తనిఖీ చేసి యూరియా స్టాక్ పరిశీలించారు. ఈ పాస్ యంత్రాల ద్వారా పారదర్శకంగా యూరియా





విక్రయం జరగాలని అన్నారు. ప్రతి మండలంలో యూరియా స్టాక్‌ను రైతులకు అందుబాటులో పెట్టామని, ఎక్కడా కొరత లేదని అదనపు కలెక్టర్ తెలిపారు. మండల పరిధిలోని యడ్ల బంజర్ గ్రామంలో పర్యటించిన అదనపు కలెక్టర్ రైతులతో ముచ్చటించారు. రైతులు సాగు చేస్తున్న పంట వివరాలు, వస్తున్న దిగుబడి, మద్దతు ధర, సన్న వడ్లకు బోనస్ వివరాలు అదనపు కలెక్టర్ తెలుసుకున్నారు. ఆయిల్‌ఫామ్, ఇతర హార్టికల్చర్ పంటలతో రైతులకు వచ్చే అదనపు లాభాలను రైతులకు వివరించారు. అనంతరం పెనుబల్లి మండల కేంద్రంలోని



కస్తూర్బా గాంధి విద్యాలయాన్ని సందర్శించి, ఆడ పిల్లలకు ఆత్మ రక్షణ కోసం అందిస్తున్న సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణను పరిశీలించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పెడ్ అధికారి బాలకృష్ణ సస్పెండ్

**సామెతలకు అద్దం పడుతున్న ఆయిల్ పెడ్ చర్యలు**

**నర్సరీలో మొక్కల స్కాం కు కారకులు ఎవరు..**

*సత్తుపల్లి ఫిబ్రవరి 21 ప్రభాతవా ర్త*

ఆయిల్ ఫెడ్ వారి చర్యలు చూస్తుంటే ఓ ముతక సామెతలు గుర్తొస్తున్నాయి దొంగతనం చేసిన వాడిని వదిలి తలుపు తీసిన వారిని పట్టుకున్న సామెతల ఉంది ఆయిల్ పేడ్ వారి చర్యలు చూస్తుంటే. సత్తుపల్లి మండలం రేగళ్లపాడు గ్రామంలో ఆయిల్ పెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పామాయిల్ నర్సరీలో 80,301 తంబా వెరైటీ రకం మొక్కలను ధ్వంసం చేసిన విషయంలో ఆయిల్ ఫేడ్ డివిజనల్ అధికారి ఆకుల బాలకృష్ణ ను బాధ్యులను చేస్తూ ఆయిల్ పెడ్ మేనేజింగ్ డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఐఏఎస్ సస్పెండ్ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ధ్వంసం చేసిన సీడ్ మొక్కలు నర్సరీలో 14 నెలల 16 నెల లు వరకు చూసినా ఎదుగు బొదుగు లేవని ఈ మొక్క లు రైతులకు అంటగడితే తీవ్ర నష్టం జరుగుతుందని గతంలో ఆర్టికల్చర్ అధికారి ఆయిల్ పే డ్ అధికారులకు నివేదిక అందించడం జరిగింది. అదే విధంగా ఈ నర్సరీలో కోస్టోరిక రకం సీడ్ మరో రెండు లక్షల 20 ,000 మొక్కలు పనికిరాకుండా ఉన్నాయని అధికారులు నివేదికలు కూడా పంపడం జరిగింది. ఇన్ని లక్షల పనికిరాని మొక్కలు ఇతర దేశాల నుంచి దిగుమతి తీసుకోవడంలో బాధ్యత వహించిన అధికారులు ఎవరు అనేది కనిపెట్టి



అట్టి వారిపై చర్యలు తీసుకుంటే ఈ ఆయిల్ పేడ్ బాగుపడుతుంది అని రైతు సంఘాలు రైతులు పేర్కొంటున్నారు. ఇటీవలే ఈ నర్సరీలో జరుగుతున్న ఈ మొక్కలు విషయంలో ఇద్దరూ ఔట్సోర్సింగ్ చిరు ఉద్యోగులని సైతం తొలగించిన విషయం మరవక ముందే శుక్రవారం డివిజనల్ అధికారిని సస్పెండ్ చేయటం పట్ల రైతు సంఘాలు రైతులు సైతం తీవ్రస్థాయిలో ఆయిల్ పేడ్ తీరుపై విమర్శలు



ఎల్లువెత్తుతున్నాయి. ఈ ఆయిల్ పెడ్ వ్యవస్థ బాగుపడాలంటే ఇందులో ఉన్న తిమింగలాలను పట్టుకొని అట్టి వారిపై చర్యలు తీసుకుంటే రైతులకు న్యాయం చేసిన వారు అవుతారని రైతు సంఘాలు, రైతులు, ఆయిల్ పెడ్ ఉన్నతాధికారులను కోరుతున్నారు.




## కోర్టు హాలులో దాడికి పాల్పడిన మహిళకు జైలు శిక్ష

*కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 21 - ప్రభాతవార్త:*

కోర్టు హాలులోకి అక్రమంగా ప్రవేశించి దాడికి పాల్పడిన మహిళకు జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జ్యుడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ.సుచరిత శుక్రవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా.... 2017 ఫిబ్రవరి 28న కొత్తగూడెం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో కేసుల కాల్ వర్క్ నిర్వహించిచుండగా ఆ సమయంలో పాల్వంచ వెంకటేశ్వర కాలనీ చెందిన కొడాలి నర్మదా కోర్టు హాలు లోకి ఒకేసారి దూసుకు వచ్చింది. ఆ సమయంలో వాయిదాకు హాజరైన పాల్వంచ మండలం ఇల్లందులపాడుకు చెందిన గుగులోత్ మాన్సింగ్‌ను కోర్టులో జడ్జి ముందే మాన్సింగ్ పైకి వెళ్లి దాడి చేసి అతని గల్లా పట్టుకొని బూతులు తిడుతూ చేతులతో కొట్టుచుండగా కోర్టులో ఉన్న పలువురు న్యాయవాదులు నర్మద నుండి మాన్సింగును విడిపించారు. ఈ విషయమైఅప్పటి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జమలేశ్వరరావు, కోర్ట్ సూపరింటెండెంట్ రషీద్ అలీఖాన్‌ను ఆదేశించగా 2017 మార్చి ఒకటో తేదీన రషీద్ అలీఖాన్ కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ జి. తిరుపతి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో ఏడుగురు సాక్షులను విచారించారు. నిందితురాలైన కొడాలి నార్మదపై నేరము రుజువు కావడం తో ఐ పి సి లోని వివిధ సెక్షన్ల క్రింద ( ఏడాదిన్నర ) జైలు శిక్ష, 2000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను ఏ పి పి న్ గాదె నాగలక్ష్మి నిర్వహించగా కోర్టు నోడల్ ఆఫీసర్ జి ప్రవీణ్ కుమార్, లైజాన్ ఆఫీసర్ ఎస్కె అబ్దుల్ ఘని,కోర్టు పిసి (కోర్టు డ్యూటీ ఆఫీసర్ )ద్నొతోజు కామేష్ లు సహకరించారు.

## అక్రమ ఇసుక తోలకాలు జరుపుతున్న వ్యక్తులపై కేసు నమోదు



*జూలూరుపాడు, ఫిబ్రవరి 21 - ప్రభాతవార్త:*

అక్రమ ఇసుక తోలకాలు జరుపుతున్న వ్యక్తులపై కేసు నమోదు చేసిన ఘటన జూలూరుపాడు మండల పరిధిలో గల బేతాలపాడు గ్రామంలో జరిగినది. వివరాల్లోకి వెళితే... చింతల తండ గ్రామానికి చెందిన భూక్య రాందాస్ ఓ జెసిబి ని లీజుకు తీసుకొని బేతాళపాడు పంచాయతీకి చెందిన ట్రాక్టర్ యజమానులకు ఎక్కువ మొత్తంలో డబ్బులు ఇస్తానని ఆశ చూపి ఐదు ట్రాక్టర్ల ద్వారా ఇసుకను పంతులు తండా గ్రామ శివారులోని పెద్ద వాగులో నుండి జెసిబి ద్వారా ట్రాక్టర్లలో నింపుతున్నారు. శుక్రవారం ఉదయం 5 గంటల సమయంలో ఒక జెసిబి, ఐదు ట్రాక్టర్లను స్వాధీన పరుచుకుని జెసిబి బ్రోకర్ భూక్యరాందాస్, జెసిబి డ్రైవర్ పగడాల వేణు, ట్రాక్టర్ డ్రైవర్లైన దారావత్ రాందాస్ నునావత్ బీమా, గుగులోతు సంపత్, గుగులోతు సక్రు, ట్రాక్టర్ యజమానులైన బానోతు లక్ష్మణ్, బానోతు కసన, భానోత్ అనితలపై జూలూరుపాడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ బాదావత్ రవి కేసు నమోదు చేసినారు.

## తోటమల్ల నియామకం పట్ల హర్షం

చర్ల, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త :

జాతీయ మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా తోటమల్ల రమణ మూర్తి ని నియమించడం పట్ల ఆ సంఘ చర్ల మండల కమిటీ హర్షం వ్యక్తం చేసింది. శుక్రవారం ఏర్పాటు చేసిన ఆ సంఘ సమావేశంలో మండల అధ్యక్షుడు తోటమళ్ళ గోపాలరావు మాట్లాడుతూ .. మాల మహానాడు జిల్లాలో బలమైన శక్తిగా మారనున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. నియమానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. సమావేశంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు తడికల లాలయ్య, భద్రాచలం నియోజకవర్గం నాయకులు తోటమల్ల విజయరావు, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ బోళ్ల వినోద్, నాయకులు కుప్పా నిరంజన్, దొడ్డా వెంకటేశ్వర్లు, చింతల నాగేంద్ర, మంచాల చంటి తదితరులు పాల్గొన్నారు.



## అగ్నిప్రమాద బాధితురాలికి చేయూత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం పెద్ద ఆర్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని పాయం ముత్యాలఅక్క పూరిగుడిసె షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా కాలిపోయిన విషయం విధితమే. ఈ తరుణంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,ఉపాధ్యక్షుడు, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ల అధ్యక్షతన వారి బృందం పరిశీలించారు. నిత్యవసర సరుకులు, గిన్నెలు, బట్టలతో కూడిన రెడ్ క్రాస్ వారి విపత్తుల సహాయ కిటు అందజేశారు.ఈ కార్యక్రమంలో సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షులు పిలక వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు మట్టా శివాజీ, కుంజ శ్రీనివాస్, లంక శివకుమార్,దుమ్ముగూడెం మండల పార్టీ అధ్యక్షులు లంక శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తెల్ల హరికృష్ణ ,భద్రాచలం మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, వెంకన్న రాజు, సాగర్,బాలాజీ, సుబ్బారావు, పాల్గొన్నారు.



## వామపక్ష ప్రజాతంత్ర ప్రత్యామ్నాయ దిశగా అడుగులు వేయాలి

**-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.బ్రహ్మాచారి**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం ములకపాడు సెంటర్ లో యలమంచి సీతారామయ్య భవనం లో శుక్రవారం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య అధ్యక్షతన జరిగిన ఈ రెడ్ బుక్ డే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు




కె.బ్రహ్మాచారి రాజకీయ తీర్మానం ముసాయిదా పై మాట్లాడుతూ ఈ దేశం లో బిజెపి ముందుకు తెస్తున్న హిందూత్వ ఎజెండాను అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా లౌకిక తత్వ ప్రజాస్వామిక శక్తులందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు, అన్ని రూపాల కుల అణిచివేతకు వివక్షతకు వ్యతిరేకంగా పోరాటాన్ని పార్టీ చురుకుగా చేపట్టాలని, మహిళల దళితుల ఆదివాసీల మైనారిటీ మతస్తుల హక్కుల రక్షణలో పార్టీ మొనగాడిలా నిలబడాలని, గిరిజన ప్రాంతాల్లో పని పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, కొర్స చిలకమ్మ,చర్ల పార్టీ మండల కార్యదర్శి మచ్చా రామారావు, దొడ్డి హరినాగ వర్మ, మర్మం సమ్మక్క, ఈసన్నపల్లి మల్లారం ముర్రం వెంకటేశ్వర్లు, ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని విస్తృతప్రచారం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ భద్రాచలంలో మండల కమిటీ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ రెడ్డికు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ భద్రాచలం మండల కమిటీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో జూనియర్ కాలేజీగ్యారల్స్ హై స్కూల్ నందు ఉపాధ్యాయులను అభ్యర్థించారు.

## ప్రజలను కొల్లగొట్టి కార్పొరేట్లకు దోచుపెట్టే పద్ధతిలో కేంద్ర బడ్జెట్

**- పాపారావు**

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :

జీఎస్టీ పేరుతో ప్రజలపై పన్నులు వేసి వారి సంపదను కొల్లగొట్టి కార్పొరేట్లకు దోచి పెట్టే పద్ధతిలో కేంద్ర బడ్జెట్ ఉందని ఆర్థిక విశ్లేషకులు డాక్టర్ పాపారావు అన్నారు. ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి అధ్యక్షతన సదస్సు శుక్రవారం సానిక బండారు చంద్రరావు భవన్‌లో జరిగింది. ఈ సదస్సులో ముఖ్య వక్తగా ఆయన మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ సరళీకరణ,ప్రపంచీకరణ, ప్రైవేటీకరణకు ఊతమిచ్చే పద్ధతులో ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు కారణంగా పారిశ్రామిక ఉత్పత్తి సామర్థం తగ్గిపోయిందని, నిరుద్యోగం పెరిగిపోయిందని అన్నారు. దేశవ్యాప్తంగా పేదరికం నిరుద్యోగం అసమానతలు తీవ్రంగా పెరిగాయని అన్నారు. ఈ బడ్జెట్ కొద్దిమంది ఇన్కమ్ టాక్స్ కట్టే వారికి మినహా మిగతా భారత దేశంలో జనాభా మొత్తానికి వ్యతిరేకమైన బడ్జెట్ అని అన్నారు. ఈ బడ్జెట్లో కార్మిక సమస్యలు ఊసే ఎత్తలేదని, రైతులకు కనీస మద్దతు ధర గ్యారెంటీ చేసే చట్టం గురించి చర్చించలేదని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కోట్ల మంది వ్యవసాయ కార్మికులకు ఉపాధి కల్పించే ఉపాధి హామీ చట్టంకు నిధులు కోత విధించడం ఆర్థిక వ్యవస్థ పై ప్రభావం పడుతుందని అన్నారు. ప్రజల కొనుగోలు శక్తి పెరిగినప్పుడే పారిశ్రామిక రంగాలు అభివృద్ధి అవుతాయని అలాకాకుండా కేవలం కార్పొరేట్లకు రాయితీలు ఇస్తే ఉత్పత్తి అభివృద్ధి కాదని అన్నారు. కార్మికులు, రైతులు, పేదలు ఈ విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ముందుకు సాగాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సదస్సులో సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎలమంచి వంశీకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం స్వామి,ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు నాదెళ్ల లీలావతి, గిరిజన సంఘం పట్టణ కార్యదర్శి కుంజా శ్రీనివాస్, కెవిపిఎస్ జిల్లా నాయకులు కోరాడ శ్రీనివాస్, డివైఎఫ్ఐ నాయకులు పి సంతోష్ కుమార్, సిపిఎం సీనియర్ నాయకులు జిఎస్ శంకరరావు, బిబిజి తిలక్ తదితరులు పాల్గొన్నారు.



## రేపు ఆరోగ్యంపై అవగహన కార్యక్రమం

భద్రాచలం అర్బన్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :


ఇగ్నైటింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో పట్టణంలోని దసరా మండపం ఎదురుగా ఉన్న పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం అదివారం ఉదయం 10.30 గంటలకు నిర్వహించనున్నట్లు పెన్షనర్ల సంఘం అధ్యక్షులు భూషణరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒబేసిటీ, చక్కెర వ్యాధి, థైరాయిడ్, పిసిఓడి కొలెస్ట్రాల్, గ్యాస్ట్రిక్ వంటి జీవనశైలి వ్యాధులు, వాటి సమస్యలపై అవగాహన కార్యక్రమం ఉంటుందని అన్ని వయసుల వారు పాల్గొనవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యూట్రిషనిస్టులు, హెల్త్ అండ్ హెల్త్ వెల్నెస్ కోచ్ ఎల్.చందులాల్, తదితరులు పాల్గొని, ఆరోగ్యం పై అవగాహన కల్పిస్తారని ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు




## మోతెగడ్డ వీరభద్రుడిని దర్శించుకున్న పరుశురాంపరివార్ సభ్యులు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

బూర్గంపాడు మండలంలోని మోతే గ్రామంలోని గోదావరి నడి బొడ్డున కొలువై ఉన్నటువంటి శ్రీ మోతేగడ్డ వీరభద్ర స్వామి వారిని శుక్రవారం పరుశురాం పరివార్ సభ్యులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. గత వరదల సమయంలో మోతగడ్డ వీరన్న గుడి కింది బాగంలో చాలా వరకు దెబ్బ తిన్నదని, ఆ గుడికి ఇప్పటివరకు మరమ్మతులు జరగలేదని, శివరాత్రి వస్తుందని ఆలయ కమిటీ వాళ్ళు ధ్వంసం అయిన స్థానంలో భక్తులు పడిపోకుండా చిన్న గోడ కడుతున్నారని, మరల వర్షాలు పడి వరద ప్రభావం వస్తే గుడి ఇంకా దెబ్బతినే పరిస్థితి ఉందని వాపోయారు. కావున సంబంధిత అధికారులు త్వరగా గుడి పాడవకుండా మరమ్మతులు చేసి మన గుడిని కాపాడాలని, కాకతీయుల కాలం నాటి 600 సంవత్సరాల నాటి చరిత్ర ఈ గుడిది అని, పూర్వీకులు మనకు ఇచ్చిన ఆస్తి మన గుళ్ళు అని, ఆ గుళ్ళను కాపాడుకునే భాద్యత మన అందరికీ ఉందని పరశురాం పరివార్ హిందూ సంస్థ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముతవరపు రాజశేఖర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దేవులపల్లి సాయికిరణ్ శర్మ, ప్రధాన కార్యదర్శి కరకు ప్రసాద్, సారపాక పట్టణ అధ్యక్షులు సూరేపల్లి పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



## స్థానికులకు ఇసుక తోలుకోవడానికి అనుమతి ఇవ్వాలి -కల్లూరి

చర్ల, ప్రభాతవార్త :

చర్ల మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం అడ్డగర్ల తాతాజీ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ .. ప్రభుత్వం స్థానిక అవసరాల కోసం ఇసుక రీచ్ ల వద్ద నుంచి ట్రాక్టర్లు ద్వారా ఇసుక తీసుకెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని, గతంలో స్థానిక అవసరాలను దృష్టిలో పెట్టుకొని అనుమతి ఇచ్చిన సందర్భాలు ఉన్నాయని, ఇసుక కొరత సృష్టించవద్దని, ఇసుక రీచ్ ల నుండి హైదరాబాద్ తదితర ప్రాంతాలకు అనుమతి ఇచ్చినట్లుగానే స్థానికులకు కూడా ఇసుక రీచ్‌ల వద్దనుండి ఇసుక అనుమతి ఇవ్వాలని, ఇసుక కొరత కారణంగా అనేకమందికి ఉపాధి పని లేకుండా పోయిందని ఇబ్బందులు పడుతున్నారని ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఇసుక అనుమతి ఇవ్వాలన్నారు. సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి నూప. పోతయ్య, మండల కార్యవర్గ సభ్యులు పాల్వంచ రామారావు, నూప తిరుపతిరావు, పాలంచ రామారావు, నాని పెల్లి భద్రం, పోడియం ఆదిలక్ష్మి, కోడి రెక్కల రాజారావు, ఉప్పులూరి నాగరాజు, తోట శ్రీనివాస్, కానిది శ్రీనివాస్, మడకం శ్రీనివాస్, తాటి శ్రీనివాస్ ,కట్టం నాగేశ్వరరావు, ఎర్రం వెంకట్రావు, మల్లం నాగేశ్వరరావు, కారం వెంకటేశ్వరరావు, తెల్లం రామ్మూర్తి, కట్ట ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# మంచినీటి సమస్య ఉందా ? ఈ నెంబర్ కు ఫోన్ చేయండి..

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

*కొత్తగూడెం, ఫిబ్రవరి 21 - (ప్రభాతవార్త):*




త్రాగునీరు రాకపోయినా, పైప్ లీకేజీ ఉన్న ఫోన్ చేయడం ద్వారా సమస్యను పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న వేసవిలో త్రాగునీటి సమస్యల పరిష్కారానికి అయినా మంచినీటి సమస్య తలెత్తి అధికారులు నిర్లక్ష్యం వహించినా, అధికారులకు తెలియక నీళ్ల రాకపోయినా ప్రజలు ఇబ్బంది పడవద్దని ఐడిఓసి కార్యాలయంలో ప్రత్యేకంగా 08744-241950 ద్వారా ఫిర్యాదులు స్వీకరించి తక్షణమే వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. ఫోన్ కాల్ ద్వారా వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్‌ను ఆదేశించారు. అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో టోల్ ఫ్రీ 18005994007 నెంబర్ కు కూడా ఫిర్యాదు చేయొచ్చని ఆయన తెలిపారు. ఏదైనా గ్రామంలో తాగునీటి సమస్య ఏర్పడితే స్థానిక అధికారుల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేయవచ్చు అని అన్నారు. మీ ఫిర్యాదు రాష్ట్ర కార్యాలయంలో రికార్డ్ అవుతుందని తర్వాత అక్కడి అధికారులు ఆ సమస్యను సంబంధిత జిల్లా గ్రామీణ నీటి సరఫరా అధికారికి తెలుపుతారు. ఆ అధికారి సంబంధిత అధికారిని క్షేత్రస్థాయికి పంపి సమస్య పరిష్కారానికి కృషిచేస్తారు అని అన్నారు. సమస్య పరిష్కారమైన తర్వాత ఆ విషయాన్ని జిల్లా అధికారి తిరిగి రాష్ట్ర కార్యాలయానికి తెలుపుతారు. టోల్ ఫ్రీ నంబర్ కార్యాలయం అధికారులు ఫిర్యాదుదారునికి ఫోన్ చేసి సమస్య పరిష్కారమైందా లేదా? అని ధ్రువీకరించుకుంటారు అని కలెక్టర్ తెలిపారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## మండలంలోని మిర్చి రైతులు పరుగులు పెట్టించిన అకాల వర్షం



*చంద్రు గౌండ ప్రభాతవార్త*

మండలంలోని శుక్రవారం ఒక్కసారిగా ఆకాశం మబ్బులు పట్టి గాలి దుమారంతో చిరుజల్లులు కురవడంతో మండలంలోని మిర్చి రైతులు కల్లాలపై ఉన్న తమ మిర్చి పంటను కాపాడుకునేందుకు పట్టాల కోసం పరుగులు పెట్టారు మండలంలో గత కొన్ని రోజుల నుండి మిర్చి కోతలు ముమ్మరంగా కొనసాగుతుండగా దాదాపు 70 రైతులు మిర్చి కోతలు కోయించి కల్లాల పై ఆరబోసి ఉన్నారు ఒక్కసారిగా అకాల వర్షం రావడంతో ఆరబో సిన మిరపకాయలు అన్ని పట్టాలతో కప్పి కాపాడుకున్నారు అదృష్టవశాత్తు జల్లుతో ఆగిపోవడంతో అన్నదాతలందరూ ఊపిరి పీల్చుకున్నారు

# దివ్యాంగ బాలల ఉజ్వల భవిష్యత్‌కు భవిత కేంద్రాలు తోడ్పాటును ఇస్తున్నాయి..

**- కొత్తగూడెం, పాల్వంచలోని భవిత కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్**

*కొత్తగూడెం, ఫిబ్రవరి 21 - (ప్రభాతవార్త):*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లానందు కొత్తగూడెం రైటర్ బస్తీలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లల వనరుల కేంద్రాన్ని (భవిత) జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సందర్శించారు. అన్ని



రకాల వైకల్యాల గల పిల్లలకు కావలసిన ఉపకరణాల గురించి భవిత సిబ్బందిని అడిగి తెలుసుకోవడం జరిగింది, స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్, ఆడియాలజిస్ట్ అవసరాన్ని, జిల్లాలో నిర్వహిస్తున్న సమ్మిళిత విద్యా విధానం గురించి ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ యస్. కె. సైదులు కలెక్టర్ కు వివరించారు. భవిత పాఠశాల ఆవరణలో గల పాత భవన నిర్మాణాన్ని తొలగించి వారికి ఆట స్థలం ఏర్పాటు అయ్యేలా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. తదుపరి పాల్వంచ భవిత కేంద్రాన్ని కూడా ఈ సందర్భంగా సందర్శించి దివ్యాంగ పిల్లలతో ఇంటరాక్ట్ అయి పిల్లలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా పరిశీలించారు. ముఖ్యంగా అబ్దుల్ అజీజ్ అనే విద్యార్థి భవిత కేంద్రం లో అందించిన ఫిజియో థెరపి ద్వారా, మంచానికి పరిమితం అయిన స్థితి నుండి స్వయంగా నిలబడి, నడవగలిగే స్థితికి వచ్చిన విద్యార్థి యొక్క సక్సెస్ స్టోరీని స్వయంగా విని కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఐటీఐ చదువుతున్న అబ్దుల్ అజీజ్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ... ప్రత్యేక అవసరాలు కేంద్రాన్ని సందర్శించడం జరిగిందని, దివ్యాంగ పిల్లల తల్లిదండ్రులు వారి పిల్లల భవిష్యత్తుకు సంబంధించి చర్చించడం జరిగిందన్నారు. పిల్లలు దేవుడిచ్చిన వరంగా భావించాలని, వారి నైపుణ్యాలను తీర్చిదిద్ది, స్పెషల్ స్కూల్ నుంచి నార్మల్ స్కూల్‌కు మెయిన్ స్ట్రీమ్ చేయడానికి ఇక్కడున్న సిబ్బంది కృషి చేస్తున్నారని, ప్రత్యేక అవసరాల పిల్లలకు కావలసిన ఉపకరణాల గురించి, వారి భవిష్యత్తును తీర్చిదిద్దడానికి కావాల్సిన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. రానున్న కాలంలో దివ్యాంగ పిల్లలకు సమ్మిళిత విద్యను భవిత కేంద్రాల ద్వారా పూర్తి స్థాయిలో అందించేందుకు



చేపట్టవలసిన కార్యకలాపాలపై పక్కా ప్రణాళికను రూపొందించి దివ్యాంగ పిల్లలకు మంచి భవిష్యత్ ను అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాధికారి ఎం. వెంకటేశ్వర చారి , సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ యస్. కె. సైదులు, మండల విద్యాధికారి శ్రీరామ్మూర్తి, రిసోర్స్ పర్సన్ లు శ్రీరామ్, కనక దుర్గా, అరుణ కుమారి, అనిత తదితరులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ పథకం నుండి అంగన్వాడి కేంద్రాలను మినహాయించాలి

*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 21 - (ప్రభాతవార్త):*



పీఎం శ్రీ పథకము నుండి అంగన్వాడి కేంద్రాలను మినహాయించాలని ప్రీ ప్రైమరీ విద్యను అంగన్వాడి కేంద్రాలలోనే నిర్వహించాలని, ఐసిడిఎస్‌ను బలహీనపరిచే నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి జి .పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం జిల్లాలో పిఎం శ్రీ పథకం కింద చర్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గల కుదునూరు గ్రామంలో ఉన్న రెండు అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలను ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ కి తరలిస్తున్నారు అంగన్వాడి కేంద్రాల నుండి తీసుకెళ్లిన పిల్లలకు శ్రీ ప్రైమరీ విద్య బోధనకు ప్రత్యేకంగా టీచర్ హెల్పర్ నియమిస్తున్నారని ఇలా చేయటం ద్వారా అంగన్వాడీ కేంద్రాలు నిర్వీర్యం అవుతాయి ఐసిడిఎస్ లక్ష్యం బలహీన పడుతుంది ఐదు సంవత్సరాలలోపు పిల్లలు అంగన్వాడి కేంద్రాలలోనే ఉండాలనే ఐసిడిఎస్ నిబంధనలకు పిఎం శ్రీ పథకం పూర్తి విరుద్ధం కాబట్టి పీఎం శ్రీ పథకం నుండి అంగన్వాడీ కేంద్రాలు మినహాయించాలని ప్రీ ప్రైమరీ విద్య అంగన్వాడీ కేంద్రాలలోనే కొనసాగించాలని పిఎం శ్రీ కింద కేంద్ర ప్రభుత్వం కేటాయించే ఈ నిధులను అంగన్వాడి కేంద్రాలకే కేటాయించాలని అన్నారు. ఇప్పుడు ఉన్న టీచర్స్ కు కనీస వేతనాలు ఇవ్వకుండా ప్రమోషన్ ఇచ్చి టీచర్స్ కు సంవత్సరం కావస్తున్న పూర్తి జీతం చెల్లించలేని ప్రభుత్వం ఎందుకు ఇట్లాంటి కొత్త పథకాలు పెడుతున్నారని ప్రశ్నించారు. ఐసిడిఎస్ ను పటిష్టపరచాలని మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కాగ్ నివేదిక సుప్రీంకోర్టు అనేక జాతీయ అంతర్జాతీయ సంస్థలు చెబుతున్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్‌ను బలోపేతం చేయకపోగా ఇట్లాంటి నిర్వీర్యం చేసే కుట్రలకు పూనుకోవద్దన్నారు.. ఈ కార్యక్రమంలో భూక్యా రమేష్, అంగన్వాడి జిల్లా అధ్యక్షులు ఈ వెంకటమ్మ రాధాకుమారి కళావతి ఫాతిమా సావిత్రి కృష్ణవేణి అచ్చమ్మ కృష్ణకుమారి కమలమనోహరి కుమారి జానకమ్మ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# రెక్కల రామక్క దేవుణ్ణి దర్శించుకున్న జిల్లా ఎస్పీ

*ఆళ్లపల్లి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త*



మండల కేంద్రంలో కొమరం వారి విలువెల్పుఅయిన రెక్కల రామక్క దేవుని జాతర ఈనెల 18 నుండి ప్రారంభమైన జాతరకు కొమరం వారి వంశీయులు ఇల్లందు శాసనసభ్యులు కొమరం కనకయ్య భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని దేవుని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అంగరంగ వైభవంగా జరిగినరెక్కల రామక్క జాతరకు శుక్రవారం జిల్లాఎస్పీ రోహిత్ ఇల్లందు డిఎస్పి చంద్రబా భాను టేకులపల్లి సిఐ సురేష్ స్థానిక ఎస్సై రతీష్ పోలీస్ సిబ్బందితో రెక్కలరామక్క దేవుణ్ణి దర్శించుకొన్నారు. ఎస్పి రోహిత్ కొమరం వారి వంశీయులతో రెక్కల రామక్క దేవుణ్ణి చరిత్రను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆనాటి కాలం నుండి ఆదివాసులు గిరిజన సంప్రదాయ పద్ధతిలో ఈ రెక్కల రామక్క దేవుణ్ణి జాతలు పండగలు చేసుకుంటూ ఇప్పుడున్న తరుణంలో ఉన్నారు. మహాసముద్రం లాగా పెద్ద ఎత్తున దేవుని జాతర జరిగే విధంగా చూడాలని ఈ రెక్కల రామక్క చరిత్రను మనతోనే కాకుండా మన భావి తరాలకు పిల్లలకు మన కుటుంబాలకు తెలియజేసి సాంప్రదాయ పద్ధతిలో ఇలాంటి దేవుని జాతర కార్యక్రమాలు జరుపుకుంటూ ముందుకు వెళ్లే విధంగా చూడాలని ముందు ముందు ప్రభుత్వమే ఇలాంటి ఆనాటీకాలం నుండి ఉండే దేవదాయాల జాతరలను గుర్తించి ప్రభుత్వాలు పాలకులు ప్రభుత్వ ఆధీనంలోనే తీసుకొని జాతరలను హిందూ ధర్మం ప్రకారం వచ్చే పండుగలను జరిపించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొమరం హనుమంతు కొమరం వెంకన్న కొమరం సత్యనారాయణ కొమరం రాంబాబు మాజీ ఎంపీటీసీ హనుమంతు, కొమరం రామ్మూర్తి కొమరం వారి వంశీయులు పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితునికి ఆర్థిక సహాయం

*జూలూరుపాడు, ఫిబ్రవరి 21 - (ప్రభాతవార్త):*



మండల పరిధిలోని కాకర్ల గ్రామంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ నాయకులు దొండపాటి శ్రీనివాసరావు ఆర్థిక సహాయాన్ని అందజేశారు గ్రామానికి చెందిన నారకట్ల శ్రీను అనే వ్యక్తి కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడని సమాచారం తెలుసుకుని శుక్రవారం తనవంతుగా కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు కార్యక్రమంలో మిరియాల ప్రాన్సిస్ మంద గోవయ్య మిర్యాల వెంకన్న కిన్నెర భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# సరోత్తం రెడ్డిని గెలిపించండి: పొనిశెట్టి వెంకటేశ్వర్లు



పాల్వంచ టౌన్, - ప్రభాతవార్త: వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉపాధ్యాయ శాసన మండలి నియోజకవర్గ అభ్యర్థి పులిసరోత్తంరెడ్డి గెలుపు కోరుతూ బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పాల్వంచలోని వివిధ స్కూల్లో ఉపాధ్యాయుల వద్దకు వెళ్లి మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి గెల్పించవల్సిందిగా కోరారు. అనంతరం పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ఉపాధ్యాయుల విషయంలో బీజేపీ పార్టీ అనేక పోరాటాలు చేసిందని అన్నారు. బీజేపీ పార్టీ అభ్యర్థి గెలిస్తే శాసన మండలిలో ఉపాధ్యాయుల 01-07-2023 నుండి అమలు కావాల్సిన పీఆర్సీ వర్తింపు కోసం కానీ డీఎస్సీ ఉపాధ్యాయులకు ఓపీఎస్ విడుదల కోసం, ఏకీకృత సర్వీస్ రూల్స్ కోసం, డీఈవో, డీవైఈవో, డైట్, ఎంఈవో, జేఎల్ పదోన్నతుల కోసం పోరాటం చెయ్యాలంటే కచ్చితంగా బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలవాలి అని అన్నారు. రూ.398 వేతనం తో పనిచేసిన స్పెషల్ టీచర్ల ను నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు కావాలన్న, గిరిజన, సాంఘిక సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో నూతన పోస్టు మంజూరు కావాలన్న స్కూల్స్ లో అన్ని సమస్యలు పరిష్కారం కావాలన్నా మహిళ ఉపాధ్యాయులకు చైల్డ్ కేర్ సెలవులు కావాలన్న ఇచ్చిన మాట నిలబెట్టుకునే బీజేపీ పార్టీ అభ్యర్థి గెలవాలని అన్నారు ఈ సమాజం లోని ప్రజలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందటానికి కారణం ఉపాధ్యాయులు అని అలాంటి ఉపాధ్యాయులకు గత ప్రభుత్వం కానీ ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం కానీ న్యాయం చెయ్యలేదని అన్నారు ఉపాధ్యాయ లీలిది ఎన్నికల్లో బీజేపీ తరుపున పోటీ చేస్తున్న పులి సరోత్తం రెడ్డి గారు గెలిస్తే ఈ రాష్ట్ర ప్రభుత్వం పై పోరాటం చేసి ఈ రాష్ట్రం లో ఉన్న లీలి లీలిత కేంద్ర మంత్రుల సహకారం తో నరేంద్ర మోదీ గారి నాయకత్వం లో ఏ పని అయిన సహకారం చేయగలరని అన్నారు ఉపాధ్యాయుల సకల సమస్యల కు పరిష్కారం బీజేపీ లీలిది అభ్యర్థి గెలవడమే అని అన్నారు ఈ కార్యక్రమం లో పాల్వంచ పట్టణ మాజీ అధ్యక్షులు గంధం ప్రసాద్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి మాదారపు లక్ష్మణ్, భట్టు నరేష్, పువ్వల వినయ్, దొడ్డ రాంబాబు, భట్టు అశోక్, పాపావత్ నరేందర్, రామకృష్ణలు పాల్గొన్నారు.

## శ్రీచైతన్యలో ఘనంగా ఫ్యామిలీ బ్లూమ్ కార్యక్రమం



పాల్వంచ టౌన్, - ప్రభాతవార్త: పాల్వంచ పట్టణానికి చెందిన కాంట్రాక్టర్స్ కాలనీలోని శ్రీ చైతన్య స్కూల్లో శుక్రవారం నాడు ఫ్యామిలీ బ్లూమ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొని వారి వారి పిల్లల చేత సన్మానింపబడి వారిచ్చిన బహుమతులను స్వీకరించడం జరిగింది. కుటుంబ విలువలు తెలియజేసేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు గాను తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రమ్య మాట్లాడుతూ... తల్లిదండ్రులు గురువులు పెద్దల విలువలో తెలుసుకుని వారిని గౌరవించాలని అన్నారు. సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీన్ మధు, సి ఇన్చార్జ్ నాగబాబు, ఉపాధ్యాయిని , ఉపాధ్యాయులు , విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినందుకు గాను పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం జయప్రకాష్ , హై స్కూల్ కోఆర్డినేటర్ వెంకట్ , పాఠశాల సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతంగా చేసినందుకు తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# బహుజనులు రాజ్యాధికారం సాధించాలి...

### - ఎమ్మెల్సీ ఎన్నికల్లో పూల రవీందర్ ను గెలిపించాలి...
### - మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుట్ట పురుషోత్తం పటేల్





పాల్వంచ, ఫిబ్రవరి 21 - ప్రభాతవార్త: రాష్ట్రంలో బహుజనులు రాజ్యాధికారం సాధించేందుకు కృషి చేయాలని మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అపెక్స్ కన్వీనర్ సర్దార్ పురుషోత్తం పటేల్ అన్నారు. శుక్రవారం పాల్వంచ పట్టణంలో తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ అధ్యక్షతన పాల్వంచ పట్టణ, మండల మున్నూరు కాపు సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మున్నూరు కాపుల ప్రాధాన్యతను తగ్గించేందుకు కుట్ర జరుగుతుందని అన్నారు. బహుజనుల రాజ్యాధికారమే మున్నూరు కాపుల లక్ష్యమని అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. త్వరలో జరగనున్న టీచర్స్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బహుజనులందరూ పూల రవీందర్ కు మద్దతు ఇవ్వాలని కోరారు. తెలంగాణలో రాజ్యాధికారమే లక్ష్యంగా బడుగు బలహీనవర్గాల ప్రజలందరూ ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో బహుజనులందరూ నిరంతరం పోరాటం చేశారని అన్నారు. రాజ్యాధికార ప్రయత్నంలో రెండో వర్గంగా ఉన్న మున్నూరు కాపులను బలహీనపరిచేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయన్నారు. తరువాత కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ 2014 లో కెసిఆర్ సమగ్ర సర్వేలో తెలంగాణలో మున్నూరు కాపులు 28 లక్షల మంది ఉండగా రేవంత్ రెడ్డి నేడు చేపట్టిన కులగణనలో కేవలం 13 లక్షల మందిని మాత్రమే చూపెట్టి మున్నూరు కాపులను అణిచివేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత హిందూ బిసి మహాసభ జాతీయ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్, రాష్ట్ర అధ్యక్షులు పర్వతపు సతీష్ కుమార్ , తెలంగాణ మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి బాపట్ల మురళి, చింతా నాగరాజు, తోట మల్లేశ్వర రావు, బాలినేని నాగేశ్వరరావు, పత్తిపాటి శ్రీనివాసరావు, సమ్మెట అప్పారావు, పూసల కొండలరావు, మేడిశెట్టి సాంబశివరావు, పూజాల ప్రసాద్, ఎలికే నాగేశ్వరరావు, అడపా శ్రీనివాసరావు, ధర్మపురి రాము, నాగరాజు, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల గొంతుకగా ఉంటా గెలిపించండి:సుందర్ రాజ్



కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 21 - ప్రభాతవార్త: సమాజ లనవనిర్మాణంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో కీలకమైందని అలాంటి ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న వారు ఎదుర్కొంటున్న అన్యాయాన్ని ప్రశ్నించ డంలో వారి న్యాయమైన హక్కులు సాధించేందుకు చేసే పోరాటంలో ఎల్లప్పుడూ ముందుంటానని వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి ఎస్ సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. శుక్రవారం కొత్తగూడెం ఏర్పాటుచేసిన విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ... ఉమ్మడి వరంగల్ జిల్లా హసన్పర్తి మండలం మాచర్ల గ్రామానికి చెందిన తాను జిల్లా వ్యాప్తంగా అనేక విద్యాసంస్థల ద్వారా నాణ్యమైన విద్యను గ్రామీణ స్థాయి విద్యార్థిని విద్యార్థులకు గత కొన్ని దశాబ్ద కాలంగా అందిస్తున్నామని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఉపాధ్యాయులు అనేక వృత్తిపరమైన ఇబ్బందులను చట్టపరమైన సమస్యలను ఎదుర్కొంటున్నారని అలాంటి వారి గొంతుకనై చట్టసభల్లో వారి సమస్యలపై మాట్లాడేందుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. విద్యారంగంపై సివిల్ సర్వీస్ అధికారిని నియమించి పర్యవేక్షించే దిశగా కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. కేజీబీవీపీ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న బోధ నేతల విధుల నుండి విముక్తి కలిగించేందుకు కృషి చేస్తానని తెలిపారు. 317 జీ ఓ పై సమీక్ష జరపాలని అలాగే ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ బెనిఫిట్స్ వెంటనే చెల్లించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ప్రవేట్ సంస్థల్లో పనిచేస్తున్న అధ్యాపకులు ఉపాధ్యాయులకు ప్రభుత్వం నుండి కంసొలిడే పేమెంట్ లక్ష రూపాయలు ఇవ్వాలని విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న తాత్కాలిక అధ్యాపకులకు పే స్కేల్ ఇస్తూ వెయిటేజీతో రెగ్యులరైజ్ చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. మాజీ హుడా చైర్మన్గా సమర్థవంతమైన ప్రజా పాలన అందించిన అనుభవం, ఉపాధ్యాయ వృత్తిపై అవగాహన గౌరవం కలిగిన తనను గెలిపిస్తే ఉపాధ్యాయుల తరఫున నిలబడి అనుకూలమైన చట్టాలు తీసుకురావడానికి కృషి చేస్తానని విజ్ఞప్తి చేశారు. తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిక్షపతి, వెంకట యాదవ్ , శంకరరావు , శరత్, వేణుగోపాల్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చండ్రుగొండ**

## పోలీస్ ఠాణాను సందర్శించిన ఎస్పీ రోహిత్



ఆళ్లపల్లి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: మండల కేంద్రంలో ఆళ్లపల్లి పోలీస్ ఠాణాను శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ డీఎస్పీ చంద్రబాను సందర్శించారు పోలీస్ ఠాణాలో ఉన్న స్థితిగతులను తెలుసుకొని పరిశీలించారు. ఠాణాలో పని చేస్తున్న సిబ్బంది పరిస్థితులను తెలుసుకొని వారి యోగక్షమాలను అడిగి తెలుసుకున్నారు . అనంతరం వారు మాట్లాడుతూ ఈ మండలంలో ఎక్కువ ఆదివాసి గిరిజనలే ఉంటారు కనుక వారితో పోలీస్ సిబ్బంది ఠాణాకు వచ్చిన ప్రతి ఒక్కరిని ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా వారిని గౌరవించి వారికి వచ్చిన ఇబ్బందులపై సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలని తప్పని పరిస్థితులు అయితే నే తప్ప కేసులు నమోదు చేయకూడదని వారన్నారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సిఐ సురేష్ ఎస్సై రతీష్ పాల్గొన్నారు

## అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు



లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 21 - ప్రభాతవార్త: శ్రీరామచంద్ర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్, నాక్ కోఆర్డినేటర్ డాక్టర్ పూర్ణచందర్ రావు అధ్యక్షతన భాషా విభాగాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ పూర్ణచందర్ రావు మాట్లాడుతూ... భారతదేశ ఉన్నతమైన సాంస్కృతిక, భాషా వారసత్వాన్ని మనం అందరం కాపాడుకోవాలని అన్నారు. మన మాతృ భాషలో మాట్లాడడం అంటే మన ఆచారాలు, సంప్రదాయాలు కొనసాగించడం, విలువైన స్థానిక జ్ఞానాన్ని సంపాదించడం అన్నారు. జ్ఞానార్జనకు, ఉద్యోగ సంపాదనకు అవసరమైన ఇతర భాషలను తప్పనిసరిగా నేర్చుకోవాలి. అలాగే మన మాతృభాషను అందరం తప్పనిసరిగా కాపాడుకోవాలని అన్నారు. సెకండ్ బీకాం విద్యార్థినీ విద్యార్థులు సరయు, ఆదిత్య అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవ ప్రాముఖ్యతను గురించి చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఎన్. విద్యా ప్రవీణ, డాక్టర్ సునీత, డాక్టర్ సుస్మిత, ఏ. ఓ. శివ జ్యోతి, డాక్టర్ వెంకట్, డాక్టర్ మధు, డాక్టర్ అనిత, అంజనీ దేవి, లక్ష్మీనారాయణ, రేమా, అరుణ, శ్రీలత, వెంకటరమణ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

# కాంగ్రెస్‌కు కేరాఫ్ ఆత్మహత్యలు

## ..కాంగ్రెస్ హయాంలో పెరిగిపోయిన రైతు ఆత్మహత్యలు

## ఎల్లయ్య కుటుంబాన్ని పరామర్శించిన లింగాల

## కనీసం పరామర్శించని డిప్యూటీ సీఎం

## ఎల్లయ్య కుటుంబానికి 20 లక్షలు ఎక్స్ గ్రేసియా చెల్లించాలి



*చింతకాని ప్రభాత వార్త ఫిబ్రవరి 21...*

రాష్ట్రంలో కాంగ్రెస్ కు కేరాఫ్ గా రైతు ఆత్మహత్యలేనని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారుఇటీవలే అప్పుల బాధ తో పురుగు మందు తాగి ఆత్మ హత్య చేసుకున్న లచ్చగూడెం గ్రామానికి చెందిన నేరసూల ఎల్లయ్య అనే గిరిజన కౌలు రైతు కుటుంబాన్ని ఆయన పరామర్శించారు అనంతరం తన ఆత్మహత్యకు కారణమైన పొలం వద్దకు వెళ్లి పరిశీలించి చుట్టుపక్కల రైతులు వివరాలు అడిగి తెలుసుకు న్నారు అనంతరం కమల్ రాజు మాట్లాడుతూ వచ్చే సాగర్ నీరు చివరి ఆయకట్టుకు చేరకపోవడంతో నెరుసుల ఎల్లయ్య అనే గిరిజన రైతు వరి పొలం ఎండిపోయిందని బోనకల్ బ్రాంచ్ కెనాల్‌నికి 1200 క్యూసెక్కు నీళ్ల అవసరం ఉండగా



కేవలం 700 క్యూసెక్కుల నీళ్లు వదలడం ద్వారా చివరి ఆయకట్టు వరకు నీరు అందక తాను సాగు చేస్తున్న వరి పొలం ఎండిపోవడంతో మనస్తాపం చెంది నెరసుల ఎల్లయ్య పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని ఆయన అన్నారు ఇది కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే అని విమర్శించారు...మనకి రావాల్సిన వాటాను తీసుకురావడంలో జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు కూడా మొద్దు నిద్రపోతున్నారని దుయ్యబట్టారు. సొంత నియోజకవర్గమైన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఇప్పటికే ముగ్గురు రైతులు ఆత్మహత్యలు చేసుకున్న పట్టించుకోలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి చనిపోయిన ఎల్లయ్య కుటుంబానికి 20 లక్షలు ఎక్స్ గ్రే సియా చెల్లించాలని, వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, వారి పిల్లల చదువులకి సహకారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండల అధ్యక్షులు పెంట్య ల పుల్లయ్య మాజీ వైస్ ఎంపీపీ గురిజాల హనుమంతరావు కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు నాయకులు మంకెన రమేష్, వేముల నర్సయ్య ,గడ్డం శ్రీను పిన్నెల్లి శ్రీను నన్నక నరసింహారావు,గురిజల కృష్ణయ్య, మేకపోతుల సైదేశ్వర రావు,పొట్ల సీతయ్య, కొమ్ము మల్లయ్య,ముక్కంటి, పువ్వల్ల వేంకటేశ్వర రావు తదిరులు పాల్గొన్నారు.

# మిర్చి రైతులకు 25 వేలు మద్దతు ధర చెల్లించాలి

*చింతకాని ప్రభాత వార్త ఫిబ్రవరి 21*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మిర్చి రైతులకు ఒక కింటాకు కనీస మద్దతు 25 వేల రూపాయలు చెల్లించాలని సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలో రాయల వీరయ్య భవనంలో ఏర్పాటుచేసిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రైతు ఆత్మహత్యలు ఆగాలంటే రైతు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించినప్పుడు మాత్రమే ప్రతి రైతు సంతోషంగా ఉండి ఆత్మహత్యలకు పాల్పడకుండా ఉంటాడన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన మిర్చి



పంట మార్కెఫెడ్ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేసి మద్దతు 25 వేలు ధర చెల్లించాలన్నారు. గతంలో ఉన్న మిర్చి ధరల కన్నా ఈ ఏడాది మిర్చి ధరలు పూర్తిగా తగ్గడం వల్లనే రైతులు అప్పులు పాలై పెట్టిన పెట్టుబడులు కూడా రాక ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ప్రభుత్వాలు స్పందించి రైతులకి పండించిన వంటలకు మద్దతు ధర కల్పించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మధిర డివిజన్ రైతు సంఘం నాయకులు పాపినేని రామనర్సయ్య సిపిఎం మండల కార్యదర్శి రాచబంటి రాము సిపిఎం మండల కమిటీ సభ్యులు వత్సవాయి జానకి రాములు రైతు సంఘం నాయకులు తోటకూరి వెంకట నరసయ్య, ఆలస్యం రవికుమార్ కాటబత్తిన వీరబాబు నన్నక కృష్ణమూర్తి, మద్దిని బసవయ్య మడిపల్లి కిరణ్ బాబు దేశబైన ఉపేందర తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

*చింతకాని ప్రభాత వార్త ఫిబ్రవరి 21 :*



మండలంలో నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్ మాతృభాష యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. మాతృభాష మీద పట్టు సాధించినప్పుడే విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేశారు. విద్యార్థులకు మాతృభాష తెలుగు పై ప్రతిభా పరీక్ష నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు బోళ్ళా రేణుక, శ్రీనివాసరావు, గోపీచంద్, వినీల, పార్వతి , త్రివేణి, సుజిత తదితరులు పాల్గొన్నారు.

## స్టేడియం ఆహ్వాన గోడపత్రికలు



## ఆవిష్కరించిన తుళ్లూరు దంపతులు

*ఎర్రుపాలెం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:*

తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో స్వామివారి కల్యాణాల కోసం తుళ్లూరు కోటేశ్వరరావు-నిర్మల కుమారి దంపతులు స్వామివారి సన్నిధిలో నిర్మించిన వకుళమాత స్టేడియంకు సంబంధించిన గోడపత్రికలు, కరపత్రాలు, ఆహ్వాన పత్రికలను శుక్రవారం ఆలయ ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాస్‌శర్మ, ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి ఆధ్వర్యంలో కోటేశ్వరరావు దంపతులు ఆవిష్కరించారు. వచ్చేనెల ఏడోతేదీన వకుళమాత స్టేడియం ప్రారంభం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ తమ ఇలవేల్పు అయిన జమలాపురం వెంకటేశ్వరస్వామిపై అత్యంత భక్తి ప్రపత్తులతో స్వామివారి కల్యాణోత్సవం చూసేందుకు అత్యంత సౌకర్యవంతంగా వకుళమాత స్టేడియం నిర్మించినట్లు తెలిపారు. వచ్చేనెల ఏడోతేదీన స్టేడియంలో శిఖర ప్రతిష్ఠ, స్వామివారి శాంతి కళ్యాణోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేడుకకు హాజరయ్యే భక్తులకు మహాఅన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## వంద పడకల ఆసుపత్రి పనులను

## పరిశీలించిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

*వైరా,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:*

వైరా నియోజకవర్గ కేంద్రంలో పడకల ఆసుపత్రి పనులను యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభించాలని శాసనసభ్యులు మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. నియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక వంద పడకల ఆసుపత్రిని తెలిపారు. త్వరగా పనులు వేగవంతం చేయాలని అధికారులకు తెలిపారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకటనర్సి రెడ్డి, వైరా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, పొదిల హరినాధ్, కొణిజర్ల మండల పార్టీ అధ్యక్షుడు వడ్డే నారాయణరావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, మాజీ ఎంపిటిసి మట్టూరి కృష్ణారావు, ధరావత్ శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## కబడ్డీ పోటీలను

## విజయవంతం చేయండి

### నేతాజీ యువజన సంఘం


*చింతకాని ప్రభాతవార్త*



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 26 నుండి 28 వరకూ మండల పరిధిలో నేరడ గ్రామంలో నిర్వహించనున్న కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలని నేతాజీ యువజన సంఘం వారు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క పాల్గొని క్రీడలను ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా 50వేలు, రెండవ బహుమతిగా 40వేలు, మూడవ బహుమతిగా 30వేల రూపాయలతో పాటు షీల్డులను అందజేయనున్నట్లు తెలిపారు. గత 43 ఏండ్లుగా ఈ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు 7093900119 డి.గోపి, 9391804390 కాటిరాల బాబీ, 9618581507 గోగుల ఆది, 9848395035 కొణిజర్ల రాజారావు నంబర్లను సంప్రదించాలని కోరారు.క్రీడాకారులు,క్రీడాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

# మాతృ భాషను కన్నతల్లి వలె గౌరవించాలి

**-మాగంటి శ్రీనివాస వరప్రసాద్, రమేష్‌బాబు**




భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆవరణలో ఘనంగా మాతృభాషా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్లు మాగంటి శ్రీనివాస వరప్రసాద్, మాగంటి రమేష్ బాబు లు మాట్లాడుతూ ... మాతృ భాషను కన్నతల్లి వలె గౌరవించాలని కోరారు. ప్రపంచంలో రోజురోజుకీ ఎన్నో భాషలు కనుమరుగవుతున్న నేపథ్యంలో మన మాతృ భాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. ప్రపంచంలోనే అన్ని భాషలలో కెల్లా తెలుగు భాషకు ప్రత్యేకత గుర్తింపు ఉన్నదని మన భాషలో సంస్కృతి సంప్రదాయాలు కనిపిస్తాయని అన్నారు. తెలుగు భాష పరిరక్షణ కోసం ఎంతోమంది పండితులు, విద్యావంతులు, మేధావులు అనేక రకాలుగా కృషి చేసిన ఫలితంగానే ప్రపంచంలో భాషలలో తెలుగు భాషకు ప్రత్యేక స్థానం దక్కిందని స్పష్టం చేశారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల వ్యవస్థాపకులు మాగంటి సూర్యం జీవించిన కాలంలో తెలుగు భాష కవులను, కళాకారులను అనేక సందర్భాలలో గుర్తించి సన్మానించి గౌరవించే వారిని అన్నారు. తెలుగు భాష ప్రాముఖ్యతను తెలిసే విధంగా గతంలో లిటిల్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో అనేక కవి సమ్మేళనాలు నిర్వహించి మాతృభాష యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలిసే విధంగా కృషి చేశామని స్పష్టం చేశారు. అనంతరం తెలుగు భాష పండితులు తులసీదాస్, వేణు, బాలాజీ, శ్రీను తదితరులు మాట్లాడుతూ... మాతృభాష పరిరక్షణ కోసం లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలు చేసిన కృషి అభినందనీయమని అన్నారు. అనంతరం మాతృభాషా దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించినందుకు విద్యా సంస్థల కో.డైరెక్టర్ మాగంటి సాయి సూర్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు, తల్లితండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉద్దీపకం దోహదం

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు ఇంగ్లీష్, గణితంలో కనీస సామర్థ్యాలలో నైపుణ్యాలు పెంపొందింప చేసి వారి విద్యాభివృద్ధి చేయడానికి ఉద్దీపకం వర్క్ బుక్స్, వేదిక్ మాథ్స్ ను ప్రవేశపెట్టడం జరిగిందని, దానిని ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులకు అర్థమయ్యేలా ఆచరణలో పెట్టాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం దుమ్ముగూడెం మండలం లోని రామచంద్రుని పేట మరియు రేగుబల్లి2 ఏ జి హెచ్ ఎస్ ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించి, ఉద్దీపకం వర్క్ బుక్స్ మరియు వేదిక్ మాథ్స్ సంబంధించిన పాఠ్యాంశాలను విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నది, పిల్లలను అడిగి వారి చేత బోర్డుపై రాయించి ఒక్కొక్క విద్యార్థిని లేపి వర్క్ బుక్ లోని సారాంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడవ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న గిరిజన పిల్లలు ఇంగ్లీష్ గణితం చదవడం రాయడంలో వెనుకబడి పోతున్నందున గణితంలో గణిత ప్రాథమిక స్థాయి సంఖ్యల నుండి కూడికలు, తీసివేతలు, గుణకారాలు, బాగా హారాలు వాటికి సంబంధించిన కృత్యాలు మరియు చిత్రాలతో విద్యార్థి పాఠశాలల్లో ఆనందంగా ఆహ్లాదంగా నేర్చుకొనుటకు అనుకూలంగా రూపొందించామని, ఇంగ్లీష్ మీడియంలో రూపొందించిన ఉద్దీపకములు విద్యార్థులు సొంతంగా తామంతట తామే వీటిలోని కృత్యాలు బొమ్మల ఆధారంగా చదువుకొని దానిలోని కృత్యాలను చేసే విధంగా రూపొందించడం జరిగిందని, విద్యార్థినీ విద్యార్థులు పాఠశాలల్లో నేర్చుకున్నదే గాక తదుపరి ఇంటి వద్ద ప్రాక్టీస్ చేసుకోవడానికి అనుగుణంగా ఈ వర్క్ బుక్ ను తయారు చేయడం జరిగిందని, ప్రస్తుతం ఈ పాఠశాలల్లో ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలను పిల్లలకు అర్థమయ్యే విధంగా బోధించడం వలన పిల్లలు నైపుణ్యాలు పెంచుకొని వర్క్ బుక్ సంబంధించిన సారాంశాలు చాలావరకు అర్థం చేసుకుంటున్నారని అన్నారు. సంబంధిత ఉపాధ్యాయులు పిల్లల చేత పుస్తకములోని కృత్యాలను తెలియజేసి బోర్డుపై రాయించి పిల్లల చేత చెప్పించాలని అన్నారు. వేదిక్ మ్యాథ్స్ తరగతిని పరిశీలించారు. గణితం సబ్జెక్టు పై భయాన్ని పోగొట్టడానికి వేదిక్ మాథ్స్ ప్రత్యేకంగా ప్రవేశపెట్టడం జరిగిందని, పిల్లలు తప్పనిసరిగా లెక్కలు ఎలా చేస్తున్నది సంబంధిత టీచర్ గమనిస్తూ ఉండాలని పిల్లలు క్లాసులో నేర్చుకున్నదే గాక ఇంటికిపోయి ప్రాక్టికల్ గా చేయాలని అన్నారు. రామచంద్రుని పేట ఏజిహెచ్ఎస్ పాఠశాలలో ఏడవ తరగతి పిల్లలతో వేదిక మ్యాథ్స్ సంబంధించిన సారాంశాలను పిల్లల చేత చేయించి, తరగతి గదిలో పిల్లలతో కూర్చొని వేదిక్ మ్యాథ్స్ సబ్జెక్ట్ ను బోధిస్తున్న తీరును ఆయన పరిశీలించి పిల్లల చేత దానికి సంబంధించిన సారాంశాలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఫిజిక్స్ ల్యాబ్ బయో సైన్స్ ల్యాబ్ పరిశీలించి అవసరమైన సామాగ్రి పంపిణీ చేస్తామని అన్నారు. రేగుబల్లి2 ఏ జి హెచ్ ఎస్ పాఠశాలకు త్రీఫేస్ కరెంటు మరియు సెప్టిక్ ట్యాంక్ నిర్మాణం ఏమైనా మైనర్ రిపేర్ లో ఉంటే



తప్పకుండా చేయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రుని పేట పాఠశాల హెచ్ఎం బట్టు రాములు , రేగుబల్లి2 పాఠశాల హెచ్ఎం భారతమ్మ మరియు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

ఖమ్మం జిల్లా నెహ్రూ యువ కేంద్ర వారి సహకారంతో పువ్వాడ నగర్ జాగృతి యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సయ్యద్ షారుక్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ శుక్రవారం మదర్ థెరీసా డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ నందు వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్ (షటిల్), 200 మీటర్ రన్నింగ్ ఘనంగా నిర్వహించారు. ఈ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు, భద్రాచలం ఎస్ఐ బి.రామకృష్ణ, మదర్ థెరిసా కాలేజ్ కరెస్పాండెంట్ తోటమల్ల వెంకటరమణ, ప్రిన్సిపాల్ బోడెపుడి నాగేశ్వరరావుల చేతుల మీదుగా స్పోర్ట్స్ కిట్లు, మెడల్స్, మెమెంటోస్ మరియు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన కోచ్ బత్తుల



సత్యనారాయణ కి నెహ్రూ యువ కేంద్ర ధన్యవాదాలు తెలిపారు.

# ఆటోలకు నెంబర్ స్టిక్కర్లు అంటించిన పోలీసులు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలం పరిధిలోని అన్ని ఆటోలకు నెంబర్ స్టిక్కర్‌లను అంటించాలని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్, ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్‌ల ఆదేశాల మేరకు శుక్రవారం ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో ఆటోలకు నెంబర్‌ప్లేట్ స్టిక్కర్‌లను సీఐ బరపాటి రమేష్ చేతులమీదుగా అంటించారు. ఈ సందర్భంగా సీఐ రమేష్ మాట్లాడుతూ ..



ఆటో ఏరియాల ప్రకారం నెంబర్ స్టిక్కర్‌లను అంటించామని, సుమారు 1500ల ఆటోలకు ఈ నెంబర్ స్టిక్కర్‌లను అంటించినట్లు తెలియజేశారు. స్టిక్కర్‌లకు అయ్యే ఖర్చును జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ స్వయంగా భరించారని పేర్కొన్నారు. ఈ స్టిక్కర్లు ఆటోలకు ఉండడం వలన ప్రయాణికులు కానీ, పోలీసులు కానీ తొందరగా ఆటోలను గుర్తించటానికి దోహదపడతాయని అన్నారు. కార్యక్రమంలో పాల్గొనలేని ఆటో డ్రైవర్‌లు స్థానిక ట్రాఫిక్ స్టేషన్‌ను సంప్రదిస్తే నెంబర్ స్టిక్కర్‌లను అంటించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం పట్టణ, ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# కష్టజీవుల ముద్దుబిడ్డ పువ్వాడ ఉదయ్

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో మారెడ్డి శివాజీ అధ్యక్షతన పువ్వాడ ఉదయ్ కుమార్ వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా ఉదయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. అనంతరం జరిగిన సభలో పట్టణ నాయకుడు ఏపూరి మాట్లాడుతూ ... కష్టజీవులకు అండగా ఉంటూ, పేదల గుడిసెల్లో ఒకటిగా మెలుగుతూ శ్రమజీవుల తోబుట్టువుగా పువ్వాడ ఉదయ్ కుమార్ పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. అనుక్షణం పేదలకు మేలు చేసేందుకు పరితపిస్తూ వారి పక్షాన అనేక పోరాటాలు చేశారని చెప్పారు. ఉదయ్ భౌతికంగా లేకున్నప్పటికీ పేదల గుండెల్లో చిరస్థాయిగా మిగిలిపోయారని పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఓ పోరాట యోధున్ని కోల్పోవడం బాధాకరమైనప్పటికీ ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కంభం మెట్టు శ్రీనివాస్, రామరాజు, కుమారి తదితరులు పాల్గొన్నారు.



# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలో శనివారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ శాఖ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ లైన్‌లో చెట్టు కొట్టుట, లైన్ మెయింటెనెన్స్ కారణంగా మార్కెట్, గొల్లబజార్, ఓల్డ్ ఎల్ఐసీ ఆఫీస్ రోడ్డు, సాయిబాబా టెంపుల్ ఏరియాలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడునని కావున వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

# ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటుకు ఐక్య ఉద్యమాలు

**ఈనెల 22 నుంచి 26 వరకు మంత్రులు, ప్రజాప్రతినిధులకుకు వినతి పత్రాలు**

**మార్చి 3వ తేదీన కలెక్టరేట్ ఎదుట భారీ ఆందోళన**

**ఐక్య రైతు సంఘాల ఉమ్మడి తీర్మానం**



ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

మిర్చి ధరలు 14 వేలకు మించకపోవడంతో మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రైతులకు పెట్టుబడులు కూడా రావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క మిర్చి ధరలు మరింత పడిపోకుండా కనీసం 14000 క్వింటాకు చెల్లించే ధరనైనా నిలిపేందుకు తాము సాయి శక్తుల ప్రయత్నిస్తున్నామంటూ మార్కెట్ వర్గాలు ,అటు మార్కెట్ కమిటీ పేర్కొంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే పలుమార్లు మిర్చికి గిట్టుబాటు ధర కల్పించాలంటూ ఆందోళనలు చేసిన రైతు సంఘాలు ఆ డిమాండ్ నెరవేరకపోవడంతో రైతు ఐక్య ఉద్యమాలు చేపట్టాలని నిర్ణయించాయి. ఆయా సంఘాల ఆధ్వర్యంలో సంయుక్తంగా శుక్రవారం జరిగిన సమావేశంలో తమ పోరాటానికి సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మిర్చి బోర్డు ఖమ్మంలో ఏర్పాటు చేయాలని, నాఫెడ్ మార్క్ఫెడ్ ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా మిర్చికి క్వింటాకు 25000 ధర నిర్ణయించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఆయా సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ డిమాండ్ల సాధన కోసం ఐక్య పోరాటంలో భాగంగా ఈనెల 22 నుండి 26వ తేదీ వరకు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఇతర ప్రజా ప్రతినిధులకు వారి ఇండ్లకు వెళ్లి వినతి పత్రాలు సమర్పిస్తారు. ఆ తర్వాత మిర్చి బోర్డు ఖమ్మంలో ఏర్పాటు చేయాలని 25000 క్వింటాకు గిట్టుబాటు ధర కల్పించాలని అంశంపై విస్తృతంగా గ్రామాల్లో రైతుల్లో ప్రచారం కల్పించి మార్చి 3 వ తేదీన కలెక్టరేట్ ఎదుట భారీ ఆందోళన చేపట్టాలని ఆయా సంఘాలు సంయుక్తంగా , తీర్మానించాయి. ప్రత్యేక పరిస్థితుల్లో మిర్చి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వాలు ముందుకు రాకపోవడం వల్ల డిమాండ్స్ సాధన కోసం ఐక్య రైతు ఉద్యమం నిర్వహించాలని నిర్ణయించినట్లు నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం ఖమ్మం సుందరయ్య భవన్ లో జరిగిన రైతు సంఘాల ప్రతినిధులు సంయుక్త సమావేశం ఈ మేరకు తీర్మానించింది. తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం, అఖిల భారత ఐక్య రైతు సంఘం, అఖిల భారత రైతు కూలీ సంఘం, బిఆర్ఎస్ అనుబంధ రైతు సంఘం ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు . సంయుక్త సమావేశం మాది నేని రమేష్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొండ పాటి రమేష్, అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా కార్యదర్శి అవుల వెంకటేశ్వరరావు, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, బిఆర్ఎస్ రైతు సంఘం జిల్లా నాయకులు మంకెన రమేష్ మాట్లాడుతూ మిర్చి ధర రూ 25 వేల రూపాయలు నుంచి రూ 13 వేల రూపాయలుకి పడిపోయిందన్నారు . మిర్చి సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని అన్నారు., మిర్చి సాగు రైతుల సమస్యలు పరిష్కారం కోసం ఖమ్మం లో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలని వారు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె మీరా, వాసిరెడ్డి ప్రసాద్, బొంతు సమత, రైతు కూలీ సంఘం నాయకులు ఎస్ కె ఖాసిం, బిఆర్ఎస్ రైతు సంఘం జిల్లా నాయకులు చుంచు విజయ్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు కంపాసటి వెంకన్న పాల్గొన్నారు




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్**




## సైన్స్ మాసోత్సవ సంబరాలలో న్యూ విజన్‌కు బహుమతులు

ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:

విజ్ఞాన దర్శని ఖమ్మం వారు విద్యార్థుల్లో దాగిన సైన్స్ పట్ల గల అభిరుచిని వెలికి తీయుటకు సైన్స్ మాసోత్సవాల పేరిట శుక్రవారం మంచి కంటి భవన్ లో నిర్వహించిన నగర పాఠశాల స్థాయి పోటీలలో న్యూ విజన్ పాఠశాల విద్యార్థులు మొత్తం ఐదు బహుమతులను గెలుచుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి. అబాద్ అలీ తెలిపారు. కవితా రచన హెచ్. నయశ్రీ ప్రథమ బహుమతి, సైంటిస్టుల వేషధారణ ఎండి. రిజ్వాన్ అహ్మద్ ప్రథమ బహుమతి, కథారచన డి. నిఖిల ద్వితీయ బహుమతి, వ్యాసరచన ఎం. మనస్వి ద్వితీయ బహుమతి, చిత్రలేఖనం యం. నిదాపిర్దోస్ తృతీయ బహుమతి గెలుచుకున్నట్లు తెలిపారు. బహుమతులు సాధించిన విద్యార్థులను న్యూ విజన్ పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ సిహెచ్ కార్తీక్, ప్రిన్సిపల్ ఎండి అబాద్ అలీ తెలుగు ఉపాధ్యాయులు జె. రమేష్ అభినందించారు.

## 23న నెల నెలా వెన్నెల

ఖమ్మం కల్చరల్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:

అమరజీవి అన్నా బత్తుల రవీంద్రనాథ్ కళా సాంస్కృతిక సంస్థ, ఖమ్మం కళాప రిషత్, ప్రజా నాట్యమండలి ఖమ్మం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వం సౌజన్యంతో సాగుతున్నటువంటి నెల నెలా... వెన్నెల 91వ నెల కార్యక్రమం ఈ నెల 23వ తేదీ ఆదివారం సాయంకాలం 6 గంటలకు ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రం నందు జరుగుతుందని నిర్వాహకులు అన్నాబత్తుల సుబ్రమణ్య కుమార్, మోటమర్రి జగన్మోహన్రావు, కె దేవేంద్ర, డాక్టర్ నాగబత్తిని రవి, డాక్టర్ వేల్పుల విజేత, వేముల సదానంద్, నామ లక్ష్మీనారాయణ లు ఒక ప్రకటనలో తెలియ జేశారు. ఈ నెల జరిగే కార్యక్రమాలలో భాగం గా శ్రీ సాయి ఆర్ట్స్ కొలకలూరి వారి "జనరల్ బోగీలు"నాటిక స్థానిక కళాకారులు రాయల్ డాన్స్ అకాడమీ కూచిపూడి నృత్యాలయం మాస్టర్ రాజు ఆధ్వర్యంలో జానపద నృత్య రూపకాలు అభినయ నృత్యాలయ నాట్యగురువు షకీల్ కణతాల శిష్య బృందంచే భరతనాట్య ప్రదర్శనలు ఉంటాయని ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ తి1 కాంట్రాక్టర్ మహమ్మద్ అజీజ్ ఆత్మీయ అతిథులు డాక్టర్ కావ్య చంద్ యలమూడి ప్రముఖ వైద్యులు, చెరుకూరి రాజి చైర్మన్ ముకుంద ట్రస్ట్ హాజరవుతారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ చేసి రేవంత్‌రెడ్డి చరిత్రలో నిలిచారు




**తెలంగాణ మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి**

ఖమ్మం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగజాతి ఎదురు చూసిందని అటువంటి ఎస్సీ వర్గీకరణ చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచారని తెలంగాణ మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో విడమర్తి రవి మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ పై ఆగస్టు 1న సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణను అమలు చేసి తీరుతామని ప్రకటించారని, చెప్పినట్లుగానే చేతల్లో చేసి చూపించాలని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా మాదిగలకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేసింది అన్నారు. ఈ సమావేశంలో మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మట్టే గురుమూర్తి , తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్, బహుజన నాయకులు నకరికంటి సంజీవరావు, కొరకొప్పు రామారావు, రాయల రాంబాబు, మోదుగు జోగారావు, వీరస్వామి, విజయ్, మురళి, భుజంగరావు, నాగరాజు, గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్ వెల్లడి**

క్రైమ్ ఖమ్మం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



శాసనమండలి ఉపాధ్యాయ ఎన్నికలనుదృష్టిలో పెట్టుకొని పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు, ప్రతి ఓటరు నిబంధన పాటిస్తూ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరగడానికి సహకరించాలన్నారు, ఈనెల 27వ తేదీన ఎన్నికల పోలింగును దృష్టిలో పెట్టుకొని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జాగ్రత్తలు తీసు చూసుకుంటామని పేర్కొన్నారు, పోలింగ్ రోజున ఓటరుస్లిప్పులు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు, జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న పోలింగ్ కేంద్రాల వద్దనిబంధనల ప్రక్నారపరిసర ప్రాంతాల్లో పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాల్సిన ఆవశ్యకతను వివరించారు, పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఖమ్మం నగరం అన్ని పోలీస్ స్టేషన్ల వారీగా ఏర్పాటైన మండల కేంద్రాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద నిబంధనలు కచ్చితంగా అమలులో ఉంటాయన్నారు.

## సమాచార యాప్ స్టిక్కర్ల పంపిణీ

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి21:**

భద్రాదిజిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి సూచనల మేరకు అశ్వాపురం మండలంలోని ఆటోల యజమానుల నుంచి అవసరమైన డాక్యుమెంట్ల సమాచారం సేకరించి డిజిటలైజేషన్ చేసిన సమాచార యాప్ స్టిక్కర్లను ఆటో, ఆటో డ్రైవర్ వెనకాల అంటించడం జరుగుతుంది అని అశ్వాపురం సీఐ అశోక్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజలకు సురక్షితమైన ప్రయాణాన్ని అందించేందుకు పోలీసు యంత్రాంగం పనిచేస్తున్నదని, మండలంలో ఆటోలో ప్రయాణించే వారికి పూర్తి భద్రత, భరోసా కల్పించడమే పోలీసుల లక్ష్యమని అన్నారు. ప్రయాణికులతో దురుసుగా ప్రవర్తించొద్దని డ్రైవర్లకు సూచించారు. ఆటో ఎక్కగానే ప్రయాణికులు డ్రైవర్ వెనకాల అంటించిన స్టిక్కర్‌ను ఫొటో తీసి పెట్టుకోవాలని సూచించారు. ఏదైనా అనుకోని ఘటన జరిగితే వెంటనే ఆ ఫొటోను పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని అన్నారు. రాత్రి సమయాల్లో ఆటో డ్రైవర్లుఅధిక మొత్తం వసూలు చేసిన మార్గమధ్యంలో వదిలేసిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం ఎస్ఐ షేక్ సైదా రాహుఫ్, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



## అసత్యాల వేదికగా బిఆర్ఎస్ సోషల్ మీడియా

**పినపాక ప్రభాత వార్త, ఫిబ్రవరి 21:**

రాష్ట్రంలో అధికారం పోయినా బిఆర్ఎస్ నాయకులకు ఇంకా బుద్ధి రాలేదని పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం ఎద్దేవా చేసారు. ఈ సందర్భంగా ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో అయన మాట్లాడుతూ సోషల్ మీడియా వేదిక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, కాంగ్రెస్ పార్టీ గురించి శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గురించి అనుచిత వ్యాఖ్యలు చేస్తూ తన స్థాయిని దిగజార్చుకుంటున్నరని విమర్శించారు. నియోజకవర్గంను అన్ని విధాల అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే పాయం గురించి మాట్లాడే నైతిక అర్హత రేగాకు లేదన్నారు. కెసిఆర్ పాలనలో ఎక్కడ చూసినా అవినీతి అక్రమాలు, దౌర్జన్యాలు, ఇసుక మాఫియా, దళితబంధు దగా, మూడేకరాలు భూమి హామీ, లంచాలే రాజ్యమేలాయని, దళితులపై ప్రశ్నించిన వారిపై అక్రమంగా కేసులు పెట్టి నిర్బంధించారని అన్నారు. గత ఎన్నికలలో నియోజకవర్గ ప్రజలు రేగాకు తగిన బుద్ధి చెప్పారన్నారు. అభివృద్ధి సంక్షేమం దిశగా పినపాక నియోజకవర్గంను ముందుకు నడిపిస్తున్న ఎమ్మెల్యే పాయంపై ఆరోపణలు చేస్తూన్నారని విమర్శించారు. ప్రజాక్షేత్రంలో ప్రశ్నించడం చేతకాక సోషల్ మీడియాలో ఆరోపణలు చేయడం వలన ప్రయోజనం ఏమి ఉండదని, ఇకనైనా బిఆర్ఎస్ నాయకులు కళ్ళు తెరిచి ప్రజల కోసం పనిచేయాలని అయన హితవు పలికారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆకతాయిల ఆగడాలు అరికట్టాలి

**- మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎంకు టీబీజీకేఎస్ నాయకుల వినతి**

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 21 ః**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కాలనీల్లో ఆకతాయిల ఆగడాలు అరికట్టాలని కోరుతూ ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవారం ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఇటీవల కాలంలో పీవీకాలనీ, బాంబేకాలనీ, మల్లారం, కూనవరం కాలనీల్లో ఆకతాయిల ఆగడాలు ఎక్కువయ్యాయని, అర్థరాత్రి సమయాల్లో మొఖాలకు ముసుగులు ధరించి కాలనీల వాసులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, దొంగల ముఠాలు కూడా సంచరిస్తున్నాయని, పోలీస్ పెట్రోలింగ్, సింగరేణి సెక్యూరిటీతో గస్తీ నిర్వహించాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పవన్, మస్తాన్, నగేష్, ప్రవీణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల వెనుక రేడియం స్టిక్కర్లు తప్పనిసరి

**-సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు**

**పినపాక ప్రభాత వార్త, ఫిబ్రవరి 21:**

రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతి వాహనదారులు తప్పనిసరిగా వెనుక భాగం రేడియం స్టిక్కర్ వేయించుకోవాలని ఇ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరావు సూచించారు. ఈ సందర్భంగా ఇ బయ్యారం ఎక్స్ రోడ్ కూడలి లో శుక్రవారం ఆయన పలు వాహనాలను ఆపి వాహన వెనుక రేడియం స్టిక్కర్ ను వేయించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ వాహనం వెనుక రేడియం స్టిక్కర్ ఉండటం వలన రాత్రి సమయంలో ప్రయాణం చేసే సందర్భంలో వెనుక ఉన్న వాహనం నడిపే డ్రైవర్ కు ముందు వాహనం పై అవగాహన కలిగి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను కలిసిన 14టైర్స్ టిప్పర్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 21 ః**



మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజాభవన్ నందు శుక్రవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మణుగూరు జైసింగరేణి 14టైర్స్ టిప్పర్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులు కలిశారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన కమిటీసభ్యులు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే పాయంను కలిసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రెటరీ నాగభూషనం, ట్రెజరర్ శాంతికుమార్, మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, మండల, పట్టణ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భూనిర్వాసితులకు న్యాయం చేయాలి

**- ఆదివాసీ సంఘాల జేఏసీ జాతీయ అధ్యక్షులు చందా లింగయ్యదొర**

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 21 ః**

భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్) భూనిర్వాసితులైన ఆదివాసీలకు న్యాయం చేయాలని కోరుతూ ఆదివాసీ సంఘాల జేఏసీ జాతీయ అధ్యక్షులు చందా లింగయ్యదొర శుక్రవారం హైదరాబాద్ ప్రజాభవన్‌లో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కను కలిసి వినతిపత్రం అందజేశారు. 2014లో బీటీపీఎస్ నిర్మాణం వలన ఆదివాసీలు భూములు కోల్పోయారని వారికి అప్పటి నుంచి ఇప్పటివరకు న్యాయం జరగలేదని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రత్యేకశ్రద్ధ తీసుకొని భూనిర్వాసితులైన ఆదివాసీలకు న్యాయం చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఆదివాసీ గిరిజన అభ్యుదయసంఘం నాయకులు గొగ్గల ఆర్కేదొర, కొమరం శ్రీను, పొలిశెట్టి హరీష్, కొమరం శేఖర్, బిల్లం సాంబశివరావు, జట్ల నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.







## శివలింగ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 21 ః**

మణుగూరు మండలం కట్టుమల్లారం పంచాయతీ పరిధిలోని గన్నెబోయినగుంపు గ్రామంలో శ్రీశివశక్తి మహాపీఠం ఛారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో శివలింగ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేకపూజలు నిర్వహించి ట్రస్ట్ అధ్యక్షులు కాశీవిశ్వనాద్ గురూజీ నేతృత్వంలో ఉపాధ్యక్షులు మూల చిన్నఆదిరెడ్డి, సెక్రెటరీ కటుకోజుల శ్రీనివాసాచారిల ఆధ్వర్యంలో విగ్రహప్రతిష్టా మహోత్సవాన్ని జరిపారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని పలుజిల్లాలకు చెందిన వేదపండితులు మంత్రోచ్చరణలతో, మేళతాలాలతో మంగళవాయిద్యాల నడుమ 12అడుగుల ఎత్తైన శివుని విగ్రహప్రతిష్టాపన వైభవోపేతంగానిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి, మణుగూరు పట్టణ ప్రముఖులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



## పది విద్యార్థులు పట్టుదలతో చదవాలి

**- సింగరేణి జీఎం(ఎడ్యుకేషన్) జి.శ్రీనివాస్, జిల్లా సైన్స్ ఆఫీసర్ చలపతిరాజు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 21 ః**

పది విద్యార్థులు పట్టుదలతో చదువుకోవాలని సింగరేణి జీఎం(ఎడ్యుకేషన్) జి.శ్రీనివాస్, జిల్లా సైన్స్ ఆఫీసర్ చలపతిరాజు అన్నారు. వారు గురువారం రాత్రి మణుగూరు ఏరియా పీవీకాలనీ సింగరేణి హైస్కూలును సందర్శించి పరిశీలించారు. అనంతరం వారు విద్యార్థులతో మాట్లాడుతూ.. పదవతరగతి విద్యార్థులు పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ఉత్సాహంగా చదువుకోవడానికి ఉపాధ్యాయులు తగిన సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. విద్యను మార్కుల కోసం కాకుండా విజ్ఞానం కోసం చదవాలన్నారు. తొలుత రాభోయే పరీక్షల్లో ఏవిధంగా జవాబులు రాయాలో, ఎలా గుర్తుపెట్టుకోవాలో కొన్ని టిప్స్ వివరించి తగిన సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం ఆర్.కళ్యాణి, ఉపాధ్యాయులు కృష్ణబాబు, లలిత తదితరులు పాల్గొన్నారు.



## యువత రెడ్‌బుక్ డే స్ఫూర్తిని పొందాలి

**- సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్**

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 21 ః**

యువత నేటి ఆధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని రెడ్‌బుక్‌డేతో స్ఫూర్తిని పొందాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్ అన్నారు. ఆయన శుక్రవారం స్థానిక శ్రామిక భవన్‌లో రెడ్‌బుక్‌డే సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్లమార్క్స్, ఏంగిల్స్ సంయుక్తంగా రచించిన కమ్యూనిస్టు మ్యానిఫెస్టో 1848 ఫిబ్రవరి 21న ముద్రించిన సందర్భంగా ప్రతిసంవత్సరం రెడ్‌బుక్‌డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మతాలపేరుతో చిచ్చుపెడుతున్న బీజేపీని తుదముట్టించేది కమ్యూనిజం ఒక్కటేనన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న, సీనియర్ సీపీఎం నాయకులు నెల్లూరు నాగేశ్వరరావు, మండల కార్యదర్శులు సత్రపల్లి సాంబశివరావు, కొమరం కాంతారావు, దుబ్బా గోవర్ధన్, కార్యదర్శివర్గ సభ్యులు దామల్ల వెంకన్న, మడి నర్సింహారావు, బొల్లం రాజు, కుంజా రాజా, గౌరీ, రాజేశ్వరి, కళావతి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఇల్లందు భవిష్యత్తును కాపాడండి

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :

బొగ్గుకు పుట్టినిల్లు అయిన ఇల్లందు భవిష్యత్తును కాపాడాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎస్. రంగనాథ్ అన్నారు. శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇల్లందులో ఉన్న జెకే5 ఓసి త్వరలో ముత పడనుందని, నూతన గని ఏర్పాటు ప్రశ్నార్థకంగా మారిందని పేర్కొన్నారు. జెకె ఫై ఓ సి మూతపడితే కార్మిక బదిలీలతో కార్మికులు ఇబ్బంది పడనున్నారని తెలిపారు. ఇప్పటికే కార్మికులు బదిలీల వార్తలు వస్తున్నాడంతో ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ కార్మిక సంఘం గుర్తింపు సంఘం గా ఉన్న సమయంలో కార్మికుల సమస్యలు పరిష్కరించామని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జె కే ఫై ఓ సి కార్మికుల బదిలీలపై వస్తున్న వార్తలకు సంబంధించి అధికారులు బదిలీలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. బొగ్గుకు పుట్టినిల్లు అయిన ఇల్లెందులో త్వరితగతిన నూతన ఓసిని ప్రారంభించి ఇల్లందు భవిష్యత్తుకు బాటలు వేయాలని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు జాఫర్ తదితరులు పాల్గొన్నారు.




## 10 గంటల లోపే పరీక్ష కేంద్రంలోకి రావాలి..

ఇల్లందు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:

మండలంలోని సుభాష్ నగర్ వద్దనున్న సుదిమల్ల గిరిజన సంక్షేమ గురుకుల బాలికల జూనియర్ కాలేజీలో, పాఠశాలలో ఈనెల 23న ఆదివారం నిర్వహించే ప్రవేశ పరీక్ష కోసం ఉదయం 10 గంటలకు అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని ప్రిన్సిపల్ పి. రత్నకుమారి తెలిపారు. సెంటర్ కోడ్ 251711 నందు ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థులు, 6, 7, 8, 9వ, తరగతిలో మిగిలిపోయిన సీట్ల కొరకు ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థులు హాజరు కావాలన్నారు. విద్యార్థుల హాల్ టికెట్లలో పేరు, చిరునామా ప్రింట్ చేశామని, సెంటర్ కోడ్ 251711 కలిగిన అభ్యర్థులు మాత్రమే హాజరు కావాలన్నారు. ఇతర వివరాలకు ప్రిన్సిపల్.. 94 9095 7282, 96 52528303 ని సంప్రదించాలన్నారు.

## శోభాయమానంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం శోభాయమానంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు మధుసూదనాచార్యులు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.






ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## అంబర్పేట్‌లో తప్పిపోయిన నలుగురు విద్యార్థుల ఆచూకీ లభ్యం

**-కనిపెట్టిన యాదగిరిగుట్ట పోలీసులు**

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

గురువారం సాయంత్రం నలుగురు విద్యార్థులు తప్పిపోయారంటూ అంబర్పేట పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కంప్లైంట్ రికార్డు కాగా వీరి ఆచూకీ కోసం పోలీసులు విచారణ ప్రారంభించారు. ఇందులో భాగంగా సిసి కెమెరా ఫుటేజ్ ఆధారంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కి వెళ్లినట్టుగా గుర్తించిన పోలీసులు అక్కడ నుంచి ఈ నలుగురు విద్యార్థులు ఎక్కడికి వెళ్లారు అనే కోణంలో విచారణ చేపట్టగా అందులో భాగంగానే యాదగిరిగుట్ట పోలీసులకు ఆ నలుగురు ఫోటోలు పంపారు. దీంతో యాదగిరిగుట్ట పోలీసులు ఫోటోలు ఆధారంగా వారిని గుర్తించారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట సీఐ మాట్లాడుతూ .. మండలం దాతర్పల్లి గ్రామ శివారు లో నాలుగు బాలురు తిరుగుతుండగా యాదగిరిగుట్ట పోలీసులు ఆ నలుగురు పిల్లలను పట్టుకొని పోలీసు స్టేషన్ కి తీసుకొని విచారించగా వారి పేర్లు అజ్మద్ , హర్షవర్ధన్, తేజ్ నాథ్ రెడ్డి,నితేష్ కుమార్‌లుగా తెలియజేశారని, వారు పరి పోవడానికి గల కారణాలను స్కూల్లో టీచర్స్ మందలియడంతో ఇంట్లో తల్లిదండ్రులకు చెప్పకుండా పారిపోయి వచ్చారని తెలిపారని అన్నారు. సమీప బంధువులకు మరియు కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతోపాటు అంబర్పేట్ పోలీసులకు ఆ నలుగురు విద్యార్థులని అప్పగించినట్లు తెలియజేశారు.



## యాదగిరీషుని సన్నిధిలో ఘనంగా కొనసాగుతున్న మహాకుంభాభిషేక సంప్రోక్షణ పనులు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానంలో శ్రీస్వామి వారి సువర్ణ దివ్యవిమాన రాజగోపుర మహాకుంభాభిషేక సంప్రోత్సవ అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ తరుణంలో శుక్రవారం శ్రీస్వామి వారి సన్నిధిలో నిత్యారాధనల అనంతరం శ్రీస్వామి వారి సువర్ణ దివ్యవిమాన రాజగోపుర మహాకుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవాలలో భాగంగా తిరువీధి సేవ, చతుస్థానార్చన, విమాన దిగ్దేవతా విశేష హోమములు, పంచ వింశతి కలశ స్నపనం, మూలమంత్ర మూర్తి మంత్ర హవనము, నిత్య పూర్ణాహుతి, నివేదిన, నీరాజన మంత్రపుష్పము, శాత్తుమరై, తీర్థప్రసాద గోష్టికార్యక్రమాలను శ్రీపాంచరాత్రాగమ శాస్త్రానుసారంగా శ్రీశ్రీశ్రీ వానమామలై మఠం 31వ మధుర కవి రామానుజ జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణల ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, అర్చక బృందం, వేదపండితులు, పారాయణీకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా సాయంకాలం శ్రీస్వామి వారి ఆలయంలో నిత్యారాధనల అనంతరం శ్రీస్వామి వారి సువర్ణ దివ్య విమాన రాజగోపుర మహాకుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవములలో భాగంగా సాయంత్రం 6 గంటలకు శ్రీవిష్ణు సహస్ర నామ పారాయణం, ద్వారాది కుంభార్చన, చతుస్థానార్చనలు, మూర్తి మంత్ర హోమములు, ధాన్యాధివాసము, నిత్య పూర్ణాహుతి, నివేదన, తీర్థ ప్రసాద గోష్టి, తిరువీధి సేవ, ఆలయంలోకి వేంచేయుట మొదలగు శ్రీపాంచరాత్రాగమ



శాస్త్రానుసారంగా వేడుకలను వైభంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ అనువంశిక ధర్మకర్త బీ.నరసింహామూర్తి, కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. అదేవిధంగా పలువురు కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.







## భారతీయ పండుగల గొప్పదనం పుస్తకావిష్కరణ

**-ఆవిష్కరించిన గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ**

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదగిరిగుట్టకు చెందిన సనాతనీ మాజీ డీఎస్పీ నళిని ఆచార్య రచించిన భారతీయ పండుగల గొప్పదనం అనే పుస్తకాన్ని శుక్రవారం హైద్రాబాద్ కేంద్రంలో గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రచయిత్రి మాట్లాడుతూ .. మహర్షి దయానంద సరస్వతి యొక్క 201వ జయంతిని దయానంద దశమి పేరుతో ఫిబ్రవరి 23న జరుపుకుంటామని, ఈ సందర్భంగా ఈ పుస్తకాన్ని మహర్షికి అంకితం చేస్తూ వారికి ఈ అక్షన నివాళి సమర్పించడం జరిగిందని అన్నారు. పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆచార్య వసుధాశాస్త్రి, తెలంగాణ ఆచార్య ప్రతినిధి సభ ఉపాధ్యక్షురాలు అరవిందశర్మ, వైదిక పురోహితులు రాజేశ్వర్‌ఆర్య, నిత్యాగ్నిహోత్రి, రచ్చ శ్రీనివాస్, బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ వంగరీ లక్ష్మీనారాయణ, భజన మండలి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత మెడికల్ క్యాంప్ ప్రారంభించిన ఎమ్మెల్యే జారె

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:
మండల కేంద్రం అశ్వారావుపేటలో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంప్‌ను స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రారంభించారు. శుక్రవారం స్థానిక గుర్రాలచెరువు రోడ్‌లోని జీవనశ్రీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో గుండె, లివర్ సంబంధిత వ్యాధిగ్రస్థులకు ఆసుపత్రి యాజమాన్యంచే ఈ క్యాంప్‌ను ఏర్పాటు చేశారు. కాగా ఎమ్మెల్యే ప్రారంభించి వైద్యశాలను పరిశీలించారు. ఆసుపత్రిలో కాంగ్రెస్ నాయకులు, మాజీ ఉప సర్పంచ్ రేమళ్ళ కేదర్‌నాద్ తండ్రి అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో ఆయనను పరామర్శించి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. ఆయనకు మెరుగైన వైద్యం అందించాల్సిందిగా డాక్టర్‌లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఆసుపత్రి యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ కళాశాలలో ముగిసిన క్రీడలు

**-ఓవరాల్ చాంపియన్‌గా సెంట్రల్ తెలంగాన్ జోన్**

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:



స్థానిక వ్యవసాయ కళాశాలలో మూడు రోజులుగా జరుగుతున్న క్రీడా పోటీలు శుక్రవారంతో ముగిసాయి. నార్త్ తెలంగాణ జోన్, సౌంత్రన్ తెలంగాణ జోన్, సెంట్రల్ తెలంగాణ జోన్, రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని కళాశాలలకు చెందిన మొత్తం 110 మంది బోధన సిబ్బంది ఈ పోటీల్లో పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ ఆల్దాస్ జానయ్య హాజరై మాట్లాడారు. ముందుగా కళాశాల అభివృద్ధిని చూసిన ఆయన డీన్ హేమంత్‌కుమార్‌ని ప్రశంసించారు. యూనివర్శిటీలో బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు కలిసికట్టుగా క్రమబద్ధంగా పనిచేస్తే వ్యవస్థని అభివృద్ధి చేయవచ్చని అన్నారు. అనంతరం డీన్ వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ బోధన సిబ్బంది ఆటల పోటీలు ఎంతో ఘనంగా జరిగాయని అన్నారు. పోటీల్లో పాల్గొన్నవారందరిని ప్రశంశించారు. అనంతరం పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కాగా ఈ పోటీల్లో ఓవరాల్ చాంపియన్‌షిప్ పురుషుల విభాగంలో సెంట్రల్ తెలంగాణ జోన్ గెలుచుకోగా స్త్రీల విభాగంలో రాజేంద్రనగర్ జోన్ గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో జె సురేష్, డైరెక్టర్‌లు, సహాయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం నాయకుల సమావేశం

దమ్మపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:
స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం సిపిఎం మండల కమిటి సంయుక్త సమావేశం జరిగింది. మోరంపూడి కేశవరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె పుల్లయ్య పాల్గొని మాట్లాడారు. రేట్ బుక్ డే సందర్భంగా మన పార్టీ 24వ మహాసభ రాజకీయ తీర్మానం ముసాయిదా జనవరి నెలలో కలకత్తాలో సమావేశమై ఆమోదించిన పుస్తకాన్ని అందరూ చదివి మార్చి 5 నాటికి సవరణలో జాతీయ పార్టీ కమిటీకి పంపించాలని సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో మోరంపూడి శ్రీనివాసరావు, పిట్టల అర్జునరావు, దొడ్డ లక్ష్మినారాయణ, యంద్రాతి అప్పారావు, పిల్లి నాయుడు, చెన్నకేశవులు, రావుల శోభన్‌బాబు, కొలికపోగు శ్రీనివాసరావు, కొప్పుల శ్రీనివాసరావు, బ్రహ్మయ్య, గోపిరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## చంద్రబాబును అడ్డుకునే అధికారం మీకు లేదు

దమ్మపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని అడ్డుకునే అధికారం మీకు లేదని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎండి వలీపాషా బిఆర్‌ఎస్ నాయకులను హెచ్చరించారు. శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిఆర్‌ఎస్ నుండి బిఆర్‌ఎస్‌గా ఏర్పడినప్పుడే తెలంగాణ సెంటిమెంట్ కోల్పోయిన పార్టీ మీదని అన్నారు. తెలంగాణ సెంటిమెంట్ మీద టిడిపి ఆంధ్రా పార్టీ అని చెప్పి పదేళ్ళు అధికారం అనుభవించారని ఆరోపించారు. బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరిగినా, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించింది చంద్రబాబు అని తెలంగాణ ప్రజలు తెలుసుకున్నారని అన్నారు. తెలంగాణలో ఒక్క టిడిపి ఎమ్మెల్యే లేకున్నా, ఒక్క పెద్ద నాయకుడు లేకున్నా కేవలం చంద్రబాబుపై అభిమానంతో 2లక్షల మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారని అన్నారు. తెలంగాణలో టిడిపి బలపడితే బిఆర్‌ఎస్‌కు కాలం చెల్లినట్లే అని భావించి చంద్రబాబు నాయుడు, టిడిపిని ఆంధ్రా పార్టీ అని ఆడుకోవాలని కెసిఆర్ బృందం భావిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కట్టం ఎర్రప్ప, తెలుగు రైతు అధ్యక్షులు గడ్డిపాటి సత్యం తదితరులు పాల్గొన్నారు.



## ఆరు నెలలుగా సిఎం అపాయింట్‌మెంట్ కోసం

**-గుమ్మడి నర్సయ్య ఎదురు చూపులు**

**-సిఎం తీరును ఖండించిన సిపిఐఎంఎల్ మాస్‌లైన్**

దమ్మపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:



దాదాపు 25 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా చేసిన న్యూడెమొక్రసీ నాయకులు గుమ్మడి నర్సయ్యకు ఆరు నెలలుగా ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ ఇవ్వక పోవడంపై మాస్‌లైన్ నాయకులు అమర్లపూడి రాము తీవ్రంగా ఖండించారు. గత ముఖ్యమంత్రులు వైఎస్ఆర్, ఎన్‌టిఆర్, చంద్రబాబు నాయుడు, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డిలాంటివారు సమస్య ఉంటేనే నరసన్న వస్తారని భుజ తడిమి సమస్య పరిష్కరించే దిశవైపు ఆలోచన చేసేవారని అన్నారు. రాజకీయ నిబద్ధతతో ప్రజల తరపున పెద్దన్నగా నిలబడి కొట్లాడే పార్టీలో గుమ్మడి పనిచేస్తున్నారని అంతే కాకుండా తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో రాష్ట్రం వచ్చేంతవరకూ రాజీలేని పోరాటాల్లో భాగస్వాములయ్యారని అన్నారు. నేడు వచ్చిన తెలంగాణలో నాడు కెసిఆర్ నేడు రేవంత్ రెడ్డి ఇరువురునూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని, ప్రజాపాలన అంటూ బాధ్యతలు చేపట్టి వాటిని విస్మరించారన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా అధికారం వచ్చాక అహంకారంతో ఎవరిని కలవకుండా చేసే పనులను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. నాడు కెసిఆర్‌కు ప్రజలు ఏ విధంగ బుద్ధిచెప్పారో ఇప్పుడు రేవంత్‌రెడ్డికి కూడా ప్రజలు బుద్ధిచెబుతారని రాము పేర్కొన్నారు.






## మంచి నడవడిక నేర్పేది మాతృభాష

అశ్వారావుపేట టౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:
మంచి నడవడిక, నీతి నిజాయతీ నేర్పేది మాతృభాష అని, మాతృభాష లేనిదే వికాసం లేదని కాంప్లెక్స్ హెచ్‌ఎం పి హరిత పేర్కొన్నారు. శుక్రవారం మాతృభాష దినోత్సవ వేడుకలు కాంప్లెక్స్ పరిధిలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ మాతృభాష నేర్చుకుంటే అన్యభాషలను తేలికగా నేర్చుకోవచ్చునని అన్నారు. నిజమైన భావ ప్రేరణ, ప్రగతి మాతృభాష వల్లనే వస్తుందని, కన్న తల్లిని, తల్లి భాషను ఎన్నటికి మరువరాదని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వకృత్వం, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాషోపాధ్యాయులు పుల్లయ్య, సిఆర్‌పి ప్రభాకరాచార్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీవేంకటేశుని బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలి

**- మణుగూరు ఏరియా పీకేఓసీ పీవో టి.లక్ష్మిపతిగౌడ్**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 21 ః
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీలో వచ్చేనెల 1 నుంచి 4వరకు నిర్వహించనున్న కలియుగదైవం శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలని ఏరియా పీకేఓసీ పీవో టి.లక్ష్మిపతిగౌడ్ అన్నారు. ఆయన శుక్రవారం పీకేఓసీ, కొండాపురం భూగర్భగనుల్లో జరిగిన సమావేశాల్లో పాల్గొని మాట్లాడారు. ప్రతిసంవత్సరం ఎంతో వైభవంగా బ్రహ్మోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని అదేవిధంగా ఈ సంవత్సరం కూడా నిర్వహించుకుందామని ఏరియా ఉద్యోగులు, వారి కుటుంబాలు పూర్తిసహాయసహకారాలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వోఎం నర్సింహారావు, అడిషనల్ మేనేజర్ మధుబాబు, సేఫ్టీ ఆఫీసర్ లింగబాబు, కార్మికసంఘాల నాయకులు వి.కృష్ణంరాజు, పి.రామకృష్ణ, నాగెల్లి వెంకటేశ్వర్లు, కె.శ్రీనివాస్, ఎస్డీ నాసర్‌పాషా, సంక్షేమ అధికారులు బి.నరేష్, కె.అరుణ్‌తేజ్, సర్వేయర్ రాజేశ్వరరావు, సైదులు, భార్గవి, నవ్య తదితరులు పాల్గొన్నారు.



## మణుగూరు 14టైర్స్ టిప్పర్ ఓనర్స్ అధ్యక్షునికి సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 21 ః
మణుగూరు రెడ్డి సంక్షేమసమాఖ్య అధ్యక్షులు నాసిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఇటీవల నూతనంగా ఎన్నికైన జైసింగరేణి 14టైర్స్ టిప్పర్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్‌రెడ్డిని, కమిటీసభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుల పీర్నాకి నవీన్, మండల పార్టీ నాయకులు పోలమూరి రాజు, జీవరత్నం, సుబ్బారెడ్డి, తూపూడి శ్రీను, రెడ్డిసమాఖ్య కార్యదర్శి ఆలేటి అశోక్‌రెడ్డి, గాయం అవినాష్‌రెడ్డి, ఎస్.గణేష్‌రెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వరెడ్డి, సామా శ్రీనివాసరెడ్డి, పీవీరెడ్డి, శంకర్‌జెడ్డి, శ్యామల అశోక్‌రెడ్డి, మౌనిక వెంకటరెడ్డి,




గ్యాస్ కొండారెడ్డి, ఆదిరెడ్డి, ఆదినారాయణరెడ్డి, బంకు శ్రీనివాసరెడ్డి, రామిరెడ్డి, రాఘవరెడ్డి, బద్దం శ్రీనివాసరెడ్డి, సురేందర్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం

## మాటలకు పరిమితమవుతున్న పాలక ప్రభుత్వాలు

కారేపల్లి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి నిధుల కేటాయింపులు తీరని అన్యాయం జరిగిందని పాలక ప్రభుత్వాలు కేవలం మాటలకే పరిమితం అవుతున్నాయని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు,మండల కార్యదర్శి కే నరేంద్ర లు విమర్శించారు. సింగరేణి మండలం మాదారం గ్రామంలో శుక్రవారంసిపిఎం సీనియర్ నాయకులు భాగం రామ నరసయ్య 29 వర్ధంతి గుర్రం ఎంకన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం చేయగా ఇక్కడ గెలిచిన బిజెపి ఎంపీలు ఇద్దరు మంత్రులు నోరు మెదపడం లేదని నిధులు తీసుకొని రావడంలోవిఫలమయ్యారన్నారు. తెలంగాణకు రావలసిన ఐటిఐఆర్,బయ్యారం ఉక్కు, పాలమూరుకు జాతీయ హోదా ఇంకా అనేక రకాల హామీలను అమలు జరపక పోయినా మోడీని ఆకాశానికి ఎత్తు తూ ప్రగల్బాలు



పలుకుతున్నారని విమర్శించారు. ట్రంపు స్నేహితుడని చెప్పుకుంటున్న మోడీ మన దేశ పౌరులకు సంకెళ్ళు వేసి సైనిక విమానంలో తీసుకు వస్తుంటే నోరు మెదపలేదని, మన ఎగుమతులపై సుంకాలు తన ఎదురుగానే వేస్తుంటే చేష్టలుడిగిన చందంగా వ్యవహరించారని అన్నారు. గత పది సంవత్సరాలుగా తెలంగాణకు, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారని వారు విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆర్ గ్యారంటీలు,420 హామీలతో రాష్ట్రానికి ఏదో వరగబెడతాడని అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన రెండు లక్షల ఉద్యోగాలు,రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, మహిళలకు 2500 ఆర్థిక సహాయం ఇంతవరకు అమలు చేయలేదని, తెలిపారు. అదేవిధంగా రైతు రుణమాఫీ, గ్యాస్ సబ్సిడీ వంటివి అనేక షరతులు పెట్టి లబ్ధిదారులను తగ్గించే ప్రయత్నం చేశారని విమర్శించారు. వీటికి వ్యతిరేకంగా పోరాడటమే భాగం రామ నరసయ్య కు నిజమైన నివాళి అని తెలిపారు. ఎర్ర జెండా అభివృద్ధిలో భాగం రామ నరసయ్య చేసిన త్యాగం అద్వితీయమని ఈనాటికీ ఆయన చేసిన పనులు ప్రజల కనుల ఎదుట వారి మాటలలో కనిపిస్తున్నాయని కొనియాడారు. ఈ వర్ధంతి సభలో పార్టీ సీనియర్ నాయకులు తుమూజు రామ్మూర్తి, శాఖ కార్యదర్శి పాపినేని నాగేశ్వరరావు సిఐటియు మాదారం డెవలప్మెంట్ నాయకులు జి నరసింహారావు, గుంపెల్లగూడెం శాఖ కార్యదర్శి ఎర్రబెల్లి సతీష్, పార్టీ కార్యకర్తలు పొట్లకాయల రమేష్, జడల నాగేశ్వరరావు, కప్పెర రంగారావు, భాగం వెంకట అప్పారావు, చెరుకూరి వెంకన్న, సర్వయ్య, భాగం రామ నరసయ్య కుమారుడు భాగం రవీందర్, గుర్రం నరసింహారావు, సక్రు కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మిర్చి రైతులకు క్వింటాకు 25 వేల రూపాయలు ధర నిర్ణయించాలి

## కౌలు రైతుకు కూడా పెట్టుబడి సాయం అందివ్వాలి

కారేపల్లి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

మిర్చి రైతులకు క్వింటా 25 వేల రూపాయలు ధర ఉండేలా నిర్ణయించాలని కౌలు రైతులకు ప్రభుత్వం పెట్టుబడి సహాయం అందివ్వాలని న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి పోలూరి శ్రీనివాసరావు అన్నారు. సింగరేణి మండలం గేటు కారేపల్లి పరిధిలోని గల రైతులు ఆరపెట్టిన మిర్చి కళాలను శుక్రవారం పరిశీలిస్తూ రైతులతో మాట్లాడుతూ పోలూరి మాట్లాడుతూ ఆరు కాలంగా కష్టించి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన బాధ్యత



ప్రభుత్వానిదేనన్నారు. మిర్చి పంట సాగుకు రైతులు అప్పులు తీసుకొచ్చి పండించిన పంటకు సరేనా గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్య ప్రయత్నాల కు పాటు పడుతున్నారన్నారు . రైతుల ప్రయోజనాన్ని ఆశించి మండల కేంద్రమైన కారేపల్లి లో మిర్చి యార్డ్ ఏర్పాటు చేయాలని కోరారు. కారేపల్లి కామేపల్లి రెండు మండలాల రైతులు అధికంగా మిర్చి పత్తి మొదలైన పంటల మీద ఆధారపడి ఉంటారన్నారు. భూమిలేని కూలి రైతులను గుర్తించి సంవత్సరానికి 12,000 రూపాయలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం సంవత్సరంన దాటిన నేటికీ అమలకు నోచుకోలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు భూక్య శివ నాయక్ మహమ్మద్ యాకుబ్ దంతాల నారాయణ సుంకర బుజ్జయ్య తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి సుధాకర్‌రెడ్డికి ఘనస్వాగతం

వైరా,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:

ఈ నెల27న జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల అభ్యర్థి పులి సరోత్తమరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల ఇంచార్జి పొంగులేటి సుధాకర్‌రెడ్డి శుక్రవారం వైరాలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాఉన్న కాలంలో దేశం మొత్తం బిజెపిప అని ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఏ మొహం పెట్టుకొని ప్రజల వదనదకు వెళతారని గత ప్రభుత్వం బాటలోనే ఈ ప్రభుత్వం కూడా నడుస్తుందని పేర్కొన్నారు. కావున విజ్ఞులు అయినటువంటి ఉపాధ్యాయ గురువులందరికి పులి పురుషోత్తమరెడ్డిని ఒకటవ నెంబర్‌పై మొదటి ప్రాధాన్యత ఓటుగా ఒకటవ నెంబర్‌ని వేసి





అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారని దైవసమానులైనటువంటి పూర్యు గురువులు అందరిని కోరారు. ఈ కార్యక్రమం వైరా అసెంబ్లీ కన్వీనర్ నెట్టూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో వైరా పట్టణ అధ్యక్షులు మనుబోలు వెంకటకృష్ణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇవివి.రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వాకదాని పుల్లారావు యాదవ్, వైరా అసెంబ్లీ ఎమ్మెల్సీ ఇంచార్జి రాష్ట్ర నాయకులు సన్నె ఉదయ్ ప్రతాప్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొవ్వూరి నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్, జిల్లా నాయకులు నంబూరి రామలింగేశ్వరరావు, గుత్తా వెంకటేశ్వరరావు, వేల్పుల సుధాకర్, నరుకుల్లా వెంకటేశ్వరరావు, జిల్లా బిజెవైఎం ఉపాధ్యక్షులు దుద్దుకూరి కార్తీక్, మిర్జాజీ, వీరుగౌడ్, అధ్యక్షులు మనుబోలు వెంకటకృష్ణ, కోసూరు గోపాలకృష్ణ, నల్లమోతు రమేష్, మేకల మల్లేష్, కవిడ మురళి, మండల నాయకులు ఓర్సు శ్రీనివాస్, పల్లెపోగు వెంకటేష్ యాదవ్, చింతనిప్పు రామారావు, చెరుకూరి కృష్ణారావు, ఏపూరి శ్రీనివాస్, దోసపాటి కళ్యాణ్, గుప్తా నాగేంద్రబాబు, కూరగాయల దిలీప్, కె.కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 23న సీతారాముల కళ్యాణం

వైరా,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:

వైరాలోని చెరువు అలుగులు వద్ద శ్రీదాసాంజనేయస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ చాంద్రమానేన క్రోధినామ సంవత్సర మాఘమాసం దశమి 23వ తారీఖు ఆదివారం ఉదయం 10.30 గంటలకు శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. అలుగులు వద్ద కొలువుదీరిన దాసాంజనేయస్వామి ఆలయంలో ఉదయం 7గంటలకు పంచామృతాలతో అభిషేకాలు అష్టోత్తర పూజలు 9గంటలకు హనుమాన్ చాలీసా భజన కార్యక్రమం 12గంటలకు వచ్చిన భక్తులకు అననదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున భక్తులు ఎల్లరు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని



సీతారామచంద్రస్వామి ఆశీస్సులు పొంది స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కమిటీ సభ్యులు తెలియజేశారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

### బుడగ జంగాల కుటుంబాలకు అండగా ఉంటా

### బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



కారేపల్లి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

బుడిగ జంగాల కుటుంబాలకు అండగా ఉంటామని తెలుపుతూ బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని మాదారం మాజీ సర్పంచ్ అజ్మీర్ నరేష్ నాయక్ శుక్రవారం అందజేశారు. ఇటీవల మృతి చెందిన ప్రస్న్త వెంకన్న దశదిన కర్మలకు2000 ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు కుల పెద్దలతో కలిసి మీసాల వెంకన్న కుటుంబాన్ని పరామర్శించి 1500 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి మెరుగైన వైద్యం అందించడానికి కృషి చేస్తానని కుటుంబ సభ్యులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో చిన్నారి వెంకన్న పెద్ద వెంకన్న జింగిలియా పస్తంశంకర్ కొండపల్లి రాజేశ్వరి బట్టు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

### పేకాట స్థావరంపై దాడి

### నగదు మోటార్ సైకిల్ ఏడు సెల్ ఫోన్లు స్వాధీనం



కారేపల్లి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

సింగరేణి మండలం మాదారం గ్రామంలో శుక్రవారం పేకాట స్థావరంపై శుక్రవారం కారేపల్లి ఎస్సై ఎం రాజారాం సిబ్బంది సీతారాములు దాడి చేయగా మోటార్ సైకిల్ తో పాటు 7 సెల్ ఫోన్లు నగదు స్వాధీనం చేసుకున్నారు. గత కొన్ని రోజులుగా మాదారం గ్రామ పరిసరాలు పేకాట ఆడుతున్నట్లు సమాచారం తెలుసుకున్న ఎస్ఐ పేకాట ఆడుతున్న ప్రదేశంలో కొంత నగదు తో పాటు. సెల్ఫోన్లను మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడుతున్నకావేటి వెంకన్న చిలక అప్పారావు మూతి రాంబాబు మూతి నాగేశ్వరరావు తిరుమలగిరి ప్రసాద్ ఎల్లబోయిన నాగేశ్వరరావు కోయల ఉమా మహేష్ ల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ ఎన్ రాజారాం తెలిపారు.

# శివరాత్రి జాతరకు ఖమ్మం రీజన్లో 75 బస్సులు

## ఆర్టీసీ ఆర్ఎం సరిరాం

సత్తుపల్లి ఫిబ్రవరి 21 ప్రభాత వార్త

మహాశివరాత్రి జాతర ఉత్సవాలు పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం ఖమ్మం రీజన్లో 75 బస్సులు ఏర్పాటు చేసినట్లు ఖమ్మం రీజినల్ మేనేజర్ ఏ సరిరాం తెలిపారు. శుక్రవారం నీలాద్రి ఆలయాన్ని సందర్శించిన అనంతరం సత్తుపల్లి డిపోలో జరుగుతున్న సిబ్బందికి శిక్షణా కార్యక్రమము లో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భక్తుల సౌకర్యం ఖమ్మం రీజియన్ పరిధిలో శివాలయాలకు శివరాత్రి పర్వదినం సందర్భంగా జరిగే జాతర ఉత్సవాలకు75 బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఖమ్మం రీజియన్ పరిధిలో సత్తుపల్లి నుండి నీలాద్రికి 25



బస్సులు, ఖమ్మం నుండి తీర్థాలకు 25 బస్సులు వైరా నుండి స్నానాల లక్ష్మీపురం కు పది బస్సులు, భద్రాచలం నుండి మోతే గడ్డకు ఐదు బస్సులు, కొత్తగూడెం నుండి నీలాద్రి ,బెండలపాడు అన్నపురెడ్డిపల్లి కు పది బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆయన ఆర్.ఎం వివరించారు. భక్తుల రద్దీన్నబట్టి అదనంగా బస్సులు నడిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు రీజనల్ మేనేజర్ సరి రాం తెలిపారు. సత్తుపల్లి డిపోలో



ఉద్యోగులకు ఇస్తున్న శిక్షణ తరగతులకు హాజరై వృత్తి పట్ల అంకితభావంతో, సమిష్టిగా పని చేసినట్లయితే విజయాలు అవే వస్తాయని ఆయన అన్నారు. ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన ఉద్యోగులను కోరారు ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ ఎం ఓ జి ఎన్ పవిత్ర, ఉన్నారు.

# కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు

సత్తుపల్లి ఫిబ్రవరి 21 ప్రభాత వా ర్త

కృషి పట్టుదల ఉంటే జీవితంలో సాధించలేనిది అంటూ ఏది లేదని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు అన్నారు. వచ్చే నెలలో జరుగుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు దృష్ట్యా విద్యార్థులు పరీక్షలు రాయటానికి ప్యాడ్లను సత్తుపల్లి విద్యా భారతి కళాశాల ఆధ్వర్యంలో దాదాపు 2000 మంది విద్యార్థిని విద్యార్థులకు కేపిఆర్ గౌతమ్ స్కూల్లో ఫ్యాడ్లను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ చేతుల మీదుగా శుక్రవారం అందజేయడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు మాట్లాడుతూ సత్తుపల్లి



మండలం ఏంసూరు మండలంలోని ప్రభుత్వ ప్రైవేట్ స్కూళ్లలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు విద్యా భారతి కళాశాల వారు ముందుకు వచ్చి పదవ తరగతి పరీక్షలు రాయటానికి విద్యార్థులకు ఉచితంగా ఈ ప్యాడ్లను అందించినందుకు ఎమ్మెల్యే దంపతులు యాజమాన్యాన్ని అభినందించారు. విద్యార్థిని విద్యార్థులు మంచిగా చదివి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి ఉన్నత విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని



వారు సూచిం చారు. ఈ కార్యక్రమంలో విద్యాభారతి కళాశాల చైర్మన్ లింగారెడ్డి కే పి ఆర్ స్కూల్ కరస్పాండెంట్ ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు మాజీ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి మాజీ కౌన్సిలర్స్ మందపాటి పద్మావతి జ్యోతి కంటే నాగలక్ష్మి కమల్ పాషా ఉడత నేను అప్పారావు పింగళి శామ్యూల్ పలువురు హాజరైన వారిలో ఉన్నారు.

# ముగ్గురు మంత్రులు ఉన్నా కిష్టారం బాధితులను పట్టించుకోరా...

## సింగరేణి బాధితుల సమస్య కేంద్రం దృష్టికి తీసుకెళ్తా.. బిజెపి నేతసుధాకర్ రెడ్డి

సత్తుపల్లి ఫిబ్రవరి21 ప్రభాత వా ర్త

సత్తుపల్లి లోని జలగం వెంగళరావు కిస్తారం ఓపెన్ కాస్ట్ గనులలో ఉత్పత్తి అయ్యే బొగ్గును రైలుకు రవాణా చేయడానికి ఏర్పాటు చేసిన సైలో బంకరు నాసిరకంతో నిర్మించడంతో అది దెబ్బ తినటం వల్ల దాని ద్వారా వస్తున్న దుమ్ము ధూళి ప్రభావంతో కిష్టారం బాధితులు అనారోగ్యం ఫాలో అవుతున్నారని తమిళనాడు కర్ణాటక రాష్ట్రల ఇన్చార్జి బిజెపి నేత పొంగులేటి సుధాకర్ రెడ్డి ఆరోపించారు. మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో అంబేద్కర్ కాలనీ బీసీ కాలనీ వాసులు శైలో బంకర్ మూలంగా అనారోగ్యాలు గురవుతున్నామని గత 11 రోజుల నుంచి రిలే నిరాహార దీక్షలు చేస్తున్న బాధితులను పొంగు లేటి శుక్రవారం శిబిరం వద్దకు వచ్చి పరామర్శిం చారు. అనంతరం పొంగులేటి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ 400 కోట్ల రూపాయలు ఖర్చుచేసి నిబంధనలు తుంగలో తొక్కుతూ సింగరేణి యాజమాన్యం లోపభూయిష్ట అనుమతులు కారణంగా నాసిరకంగా చేపట్టిన సైలో బంకర్ రెండు సంవత్సరాల మెయింటినెన్స్ లోపే డ్యామేజ్ అయిన కారణంగా దాని నుండి వెలువబడుతున్న దుమ్ము దూళితో అనేక రకమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్న కిష్టారం అంబేద్కర్ కాలనీ బీసీ కాలనీ వాసుల దీనస్థితిని చూసి వారి సమస్య పరిష్కారానికై కేంద్ర బొగ్గు



గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి కి కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ మరియు కేంద్ర హోం శాఖ మంత్రి అమీషా దృష్టికి తీసుకుని వెళ్లి వారి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సింగరేణి కాలుష్యం కారణంగా ప్రాణాలు కోల్పోతున్న కిష్టారం గ్రామవాసులు 12 రోజులుగా చేస్తున్న నిరవధిక నిరసన శిబిరానికి స్థానిక నాయకుల సమాచారంతో వచ్చానని పొంగులేటి సుధాకర్ రెడ్డి అన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ కిష్టారం ప్రజల గోడు పట్టదా అని ఆయన ఎద్దేవా చేశారు. 51 శాతం వాటా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యను ఏ రోజు పట్టించుకోకపోవడంతో ఇంత నష్టం వాటిల్లినదని కనుక తక్షణమే వారికి న్యాయం చేసే విధంగా పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడం లేదా సైలబంకర్ ని బంధనలకు అనుగుణంగా మరొక ప్రాంతానికి తరలించే అవకాశం ఉన్న ఎడల దానికి ప్రయత్నిస్తానని సుధాకర్ రెడ్డి బాధితులతో అన్నారు. శైలో బంకర్ నిర్మాణంలో నాసిరక పనులను సరిగ్గా పర్యవేక్షించని అధికారులపై తక్షణమే విచారణ చేపట్టాలని సంబంధిత కాంట్రాక్టర్ కు నోటీసులు జారీ చేసి క్రిమినల్ కేసులు పెట్టాలని లేనియెడల సింగరేణి యాజమాన్యం పై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కి సైతం వెళతామని పొంగులేటి సుధాకర్ రెడ్డి హెచ్చరించారు. అదేవిధంగా రైతుల నుంచి భూములు సైతం సేకరించి వారికి నష్టపరిహారం ఇవ్వని అంశాలు కూడా తమరి దృష్టికి వచ్చాయని కనుక తక్షణమే చర్యలు చేపట్టాలని లేనియెడల వారికి న్యాయం జరిగేంత వరకు వారి సమస్యను కేంద్ర మంత్రులు దృష్టికి తీసుకొని పోయి పరిష్కారం కోసం కృషి చేస్తానని పొంగులేటి సుధాకర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవీ రమేష్, సన్నె ఉదయ్ ప్రతాప్, నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ల వీరంరాజు జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా నాయుడు రాఘవరావు మట్టా ప్రసాద్ పడిగల మధుసూదన్ రావు సత్తుపల్లి రూరల్ మండల అధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు బానోతు విజయ్ రాంబాబు రఘునాథరెడ్డి నల్లమోతు నాని వినయ్ తదితరులు పాల్గొన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## మండలంలో సండ్ర పరామర్శలు, ఆశీర్వాదాలు





పెనుబల్లి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

సత్తుపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శుక్రవారం పెనుబల్లి మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని తాళ్ళపెంట గ్రామానికి చెందిన సూరపురెడ్డి నరసింహారెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురి కాగా వారిని పరామర్శించారు. అలాగే అదే గ్రామానికి చెందిన గువ్వల వంశీకృష్ణారెడ్డి ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే కందిమళ్ళ బంజర గ్రామానికి చెందిన తుమ్మలపల్లి మురళీ ఇటీవల ప్రమాదానికి గురికాగా వారి నివాసానికి వెళ్ళి పరామర్శించారు. అలాగే మండాలపాడు గ్రామానికి చెందిన గాయం రామారావు ఇటీవల మృతిచెందగా వారి నివాసానికి వెళ్ళి కుటుంబ సభ్యులు పరామర్శించారు. పార్ధసారథిపురం గ్రామానికి చెందిన షేక్ ఖాదర్‌బాబు గృహంలో జరిగిన శుభ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. అలాగే ముత్తగూడెం గ్రామ పంచాయితీలోని సీతారాంపురం గ్రామానికి చెందిన యరమతి సత్యవతి ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యనలు సండ్ర పరామర్శించారు. ఈ కార్యక్రమాలలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కనగాల వెంకట్రావు, మందడపు అశోక్‌కుమార్, చెక్కిలాల మోహన్‌రావు, చెలికాని నీలాద్రిబాబు, లక్కినేని వినీల్, గువ్వల వెంకటరెడ్డి, సీతారాములు, బండి రాఘవులు, నడిపల్లి రంగారావు, బానోతు నాగేశ్వరరావు, తన్నీరు కృష్ణయ్య, అల్లాడి నరసింహారావు, తుమ్మలపల్లి ప్రసాద్, వెంకట్రామయ్య, పవన్, విష్ణు, వినోద్, రవి, వంగా గిరిజ, శీలం నాగిరెడ్డి, తిరుమలశెట్టి నాగదాసు, శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటియుసి జిల్లా4 వ మహాసభలు జయప్రదం చేయండి



సత్తుపల్లి ఫిబ్రవరి 21 ప్రభాత వార్త

జిల్లా కేంద్రమైన ఖమ్మంలో వచ్చే నెల ఒకటో తారీఖున నిర్వహించ తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్సల్టేషన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి ) ఖమ్మం జిల్లా నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలని పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సత్తుపల్లి గౌరవ అధ్యక్షులు తడికమళ్ళ యోబు పిలుపునిచ్చారు. ఈ మహాసభలో ఖమ్మం నగరంలోని 14 15 డివిజన్లో ఒకటవ తేదీన జరగనున్న మహాసభల వాల్ పోస్టర్లను శుక్రవారం ఆ సంఘం నాయకులు తడికమళ్ళ యోబు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు సత్తార్ రమణ, జొన్నలగట్ల రమేష్ పెయింటింగ్ వర్కర్స్ పలువురు యూనియన్ నాయకులు హాజరయ్యారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

కూసుమంచి, ఫిబ్రవరి21 (ప్రభాత వార్త ):

ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం మునిగేపల్లి గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు అపరమేధావి డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సందర్భంగా నోట్ బుక్స్ మరియు విద్యాసామాగ్రి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా.గుగ్గిళ్ళ దివ్యమూర్తి పాల్గొనడం జరిగింది. డా.దివ్యమూర్తి విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడుతూ తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జగ్గిలాల్, హరిప్రసాద్, అభిమానుల సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం, కందుల ప్రభాకర్, అర్జున్, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కాటేపల్లి సరస్వతి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ కాపా మురళీకృష్ణ

వైరా,ఫిబ్రవరి21,(ప్రభాతవార్త):



వైరా సాయిబాబా మందిరంలో కాటేపల్లి రామకృష్ణ భార్య కాటేపల్లి సరస్వతి దశదిన కార్యక్రమంలో డాక్టర్ కాపా మురళీకృష్ణ పాల్గొని ఆమె చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనారోగ్యంతో మృతి చెందిన సరస్వతి నేత్రాలను ఖమ్మం నేత్రనిధికి అందించిన సర్టిఫికెట్ను లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు జీఎస్టీ కోఆర్డినేటర్ వుండ్రు శ్యామ్‌బాబు, లగడపాటి ప్రభాకర్‌రావు, గజ్జల కృష్ణమూర్తి, కాటేపల్లి నవీన్, కాటేపల్లి కిరణ్, కాటేపల్లి విజయ్ పాల్గొన్నారు.

## మున్సిపాలిటీకి పన్నులు చెల్లించండి, అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వండి: కమీషనర్ చింతా వేణు



వైరా,ఫిబ్రవరి21,(ప్రభాతవార్త):

మున్సిపాలిటీలో పనులను చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ప్రజలను వైరా మున్సిపాల్ కమీషనర్ చింతా వేణు కోరారు. శుక్రవారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని మధిర రోడ్డులో డోర్ టు డోర్ పన్ను వసూలు కార్యక్రమంలో పాల్గొన్న కమీషనర్ చింతా వేణు పలు షాపుల నిర్వాహకులతో మాట్లాడి మున్సిపాలిటీ పన్నులు కట్టించారు. ఈ సందర్భంగా కమీషనర్ చింతా వేణు మాట్లాడుతూ ప్రజలందరూ మున్సిపాలిటీకి చెల్లించాల్సిన పన్నులను సకాలంలో చెల్లించి మీ అందరూ చేయూతతో మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని అందరూ కలిస్తేనే అభివృద్ధిలో ముందుకు పోతామని అన్నారు. ఇప్పటికే పలు వార్డుల్లో మున్సిపాల్ సిబ్బంది పన్నులు వసూళ్లకు కార్యక్రమాన్ని ప్రారంభించారని ఇంటింటికి పన్నుల కార్యక్రమంలో భాగంగా వచ్చిన మున్సిపాల్ అధికారులకు పన్నులు చెల్లించి సహకరించాలని ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో పలువురు మున్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వీరభద్రం దంపతులను పరామర్శించిన ఉన్నం



నేలకొండపల్లి, ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త):

ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకున్న సామాజిక ఉద్యమకారుడు గుంటేటి వీరభద్రం దంపతులను శుక్రవారం ఖమ్మం నగరం లోని వారి స్వగృహంకు నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య వెళ్ళి కల్సి పరామర్శించారు. గుంటేటి వీరభద్రం దంపతుల ఆరోగ్య పరిస్థితిని ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘం నాయకుడు చిర్రా రవి, తెలంగాణ ఉద్యమకారుడు దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ప్రధమ బహుమతిని సాధించిన విద్యార్థిని గండు ప్రణవి




నేలకొండపల్లి, ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త):

ఇండియన్ ట్రిలియంట్ ఒలంపియాడ్ (ఐబివో) జిల్లా స్థాయిలో నిర్వహించిన చిత్రలేఖన పోటీలలో నేలకొండపల్లి లోని గౌతం హైస్కూల్‌కు చెందిన అయిదవ తరగతి విద్యార్థిని గండు ప్రణవి అసాధారణ ప్రతిభను కనబర్చి ప్రధమ బహుమతిని సాధించింది. ఈ పోటీలలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన దాదాపు 520మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేత గండు ప్రణవికి మార్చి 6వ తేదీన హైదరాబాద్ నందు ఐబివో ఆధ్వర్యంలో జరుగనున్న అవార్డుల ప్రధానోత్సవంలో బహుమతిని అందచేయనున్నారు. విజేత విద్యార్థిని గండు ప్రణవిని శుక్రవారం గౌతం హైస్కూల్ నందు గౌతమి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ కనపర్తి కోటేశ్వరరావు, గౌతం హైస్కూల్ యాజమాన్యం ప్రతినిధులు ప్రత్యేకంగా అభినందించి జ్ఞాపికను అందచేసారు. ఈ కార్యక్రమంలో గౌతం హైస్కూల్ ప్రిన్సిపాల్ కనపర్తి నాగేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ చక్రధర్, ఉపాధ్యాయులు విజయలక్ష్మీ, అనిత, పద్మ, శ్రావణ్ పాల్గొన్నారు.

## సిపిఎం నేత రాజమ్మను పరామర్శించిన నేతలు



నేలకొండపల్లి, ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త):

తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న సిపిఎం మహిళా నాయకురాలు గోళ్ళ రాజమ్మను శుక్రవారం నేలకొండపల్లి లోని వారి స్వగృహం నందు మండల సిపిఎం నాయకులు వెళ్ళి కల్సి పరామర్శించారు. గోళ్ళ రాజమ్మ త్వరగా కోలుకుని ఆరోగ్యవంతురాలై సిపిఎం పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏటుకూరి రామారావు, స్థానిక పట్టణ సిపిఎం కార్యదర్శి మందడపు మురళీకృష్ణ, ఐద్వా మండల కార్యదర్శి బెల్లం లక్ష్మీ పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## స్థానిక సమస్యల పై సిపిఎం శ్రేణులు పోరాటాలు ఉధృతం చేయాలి



నేలకొండపల్లి, ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త):

గ్రామీణ ప్రాంతాల ప్రజలు నిరంతరం ఎదుర్కొంటున్న సమస్యల పై సిపిఎం శ్రేణులు పోరాటాలు ఉధృతం చేయాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి పిలుపు నిచ్చారు. శుక్రవారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు మండల సిపిఎం నాయకుడు పగిడికత్తుల నాగేశ్వరరావు అధ్యక్షతన రెడ్‌బుక్ డే సందర్భంగా సిపిఎం పార్టీ మండల స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేవి రామిరెడ్డి మాట్లాడుతూ సిపిఎం 24వ జాతీయ మహాసభ తమిళనాడు రాష్ట్రం లోని మధురై పట్టణంలో జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ మహాసభ రాజకీయ ముసాయిదా తీర్మానం పై ప్రతి కార్యకర్త సంపూర్ణమైన అవగాహనతో ముందుకు సాగాలని ఆయన చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టాలని ఆయన చెప్పారు. స్థానిక సమస్యల పై సిపిఎం పార్టీ కార్యకర్తలు సమరశీల పోరాటాలు చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మందడపు మురళీకృష్ణ, దండా సూర్యనారాయణ, మారుతి కొండలరావు, ఎర్ర తిరుపారావు, బెల్లం లక్ష్మీ, కోటేశ్వరీ, కేవి చారి, ముకరాల నర్సింహారావు, దేగల హరిప్రసాద్, భాస్కర్, సామాల మల్లిఖార్జున్‌రావు, బలుసు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తమరెడ్డిని గెలిపించండి



నేలకొండపల్లి, ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త):

వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంకు బిజెపి పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పులి సరోత్తమరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపు నిచ్చారు. శుక్రవారం నేలకొండపల్లి లోని మండల బిజెపి పార్టీ కార్యాలయం నందు ఉపాధ్యాయ సమస్యల పై ఆయన కరపత్రాలను విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షేక్.షరీఫుద్దీన్, మండల బిజెపి నాయకులు భవనాసి దుర్గారావు, సూరేపల్లి జ్ఞానరత్నం, తోగటిట నాగాచారీ, గెల్లా నాగసాయి, కాశంగి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలలో కార్పొరేట్ రాజకీయం

కారేపల్లి : ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో కార్పొరేట్ రాజకీయం నడుస్తుందని తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధానకార్యదర్శి గోపగాని శంకర్‌రావు విమర్శించారు. వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలో పన్నాల గోపాల్‌రెడ్డి గెలిపించాలని శుక్రవారం కారేపల్లి మండలంలోని పాఠశాలలో టీజేఎస్ ప్రచారం నిర్వహించింది. శంకర్‌రావు మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులు రాజకీయాల్లోకి చొరబడి రాజకీయాలను కలుషితం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పదవుల కొనుగోలు చేసే ప్రయతాన్ని ఉపాధ్యాయ ఓటర్లు తిప్పికొట్టాలని కోరారు. తెలంగాణ నియంత పాలన నుండి విముక్తి పొంది స్వేఛావాయువులు పీల్చుకుంటుందన్నారు. ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వానిక ధ్యైర్యంగా చెప్పగలిగే విధంగా పాలన సాగుతుందని కితాబునిచ్చారు. ఉచితాలు దుర్వినియోగం అవుతున్నాయని దానికి ఉచిత ఆర్టీసీ పథకం నిదర్శనమన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

క్రైమ్ ఖమ్మం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :

విద్యుత్తు ఉపకేంద్రం ఫీడర్ నందు మరమ్మతులు దృష్ట్యా శనివారం సరఫరాకు అంతరాయం కలుగుతుందని మమతా రోడ్డు అసిస్టెంట్ ఇంజనీర్ చావా లక్ష్మణరావు తెలిపారు, ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12: 30 వరకు కేవీ మైసమ్మ నగర్ ఫీడర్ కింద ఉన్న సర్వీసులకు సరఫరా ఉండదని పేర్కొన్నారు, దీనివల్ల వి ఆర్ కె సిల్క్స్, వెనక వైపు నుండి వరదయ్య నగర్, ఈఆర్ఆర్ రిస్టోర్స్, మమత హాస్పిటల్ రోడ్డు ఏరియాలో నివసిస్తున్న వినియోగదారులు సహకరించాలని కోరారు.

# చక్రి పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

ఖమ్మం ఫిబ్రవరి 21, ప్రభాత వార్త :







ఖమ్మం నగరంలోని ముస్తాబనగర్ లో వున డాక్టర్ చక్రి పాఠశాలలో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులకు నల్లకోట్లు ధరింపజేసి పట్టాలు అందజేశారు. ఉన్నత విద్యార్థులకు అందజేసినట్లుగా నర్సరీ ఎల్కేజీ విద్యార్థులకు వారి ప్రతిభను తెలియజేస్తూ ఉన్నత చదువులను పూర్తిచేసిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాలు అందజేసినట్లుగా చిన్నారులకు గ్రాడ్యుయేషన్ పట్టాలను స్వయంగా తమ పిల్లలకు తల్లిదండ్రులే పట్టాలను అందజేయడం అందర్నీ ఆకర్షించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్పోరేటర్ మందడపు లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణిస్తూ తమ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. అనంతరం పిల్లలతో పాటు వారి తల్లిదండ్రులు డాన్స్ కార్యక్రమంలో పాల్గొని అందర్నీ ఆకట్టుకున్నారు. చక్రి స్కూల్ చైర్మన్ చారి, వైస్ చైర్మన్ చక్రధర్, ప్రిన్సిపల్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 24న షిఫా హాస్పిటల్‌లో ఉచిత మేగా మెడికల్ క్యాంపు

ఖమ్మం ఫిబ్రవరి 21, ప్రభాత వార్త :



ఈనెల 24వ తేదీన ఎన్ ఎస్ టి రోడ్డు , కృష్ణవేణి మెస్ , భక్త రామదాసు కళాక్షేత్రం దగ్గర గల షిఫా హాస్పిటల్ లో ఉచిత మేగా మెడికల్ క్యాంప్ ను ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ ఆరిఫ్ , డాక్టర్ అస్మా శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. షిఫా హాస్పిటల్ ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఉచిత మెగా మెడికల్ క్యాంప్ తల పెట్టామని పేర్కొన్నారు. ఆర్థో , గైనిక్ , ఎండి.ఫిజీషియన్ ... ఓ పీ , 2,500 విలువగల బి ఎం డి , ఎముకల సాంద్రత పరీక్ష , అర్థో , గైనిక్ , యండి. పిజిషన్ , రక్త పరీక్షలు , ఎక్స్ రే , తో పాటు డాక్టర్ల సూచన మేరకు అన్ని పూర్తిగా ఉచితంగా అందజేస్తామన్నారు. ప్రస్తుతం తమ ఆసుపత్రిలో ఒక ఓ పీ తో ముగ్గురు డాక్టర్లను సంప్రదించవచ్చుని , ఈ చదవకాశం ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 25వ తేదీ నుండి వచ్చే మార్చి నెల 31వ తేదీ వరకు ఉంటుందని ప్రకటించారు. ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోగలరని విజ్ఞప్తి చేశారు.

# ల్యాబ్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

ఖమ్మం ఫిబ్రవరి 21, ప్రభాత వార్త :

ఖమ్మం డిస్ట్రిక్ట్ ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ క్యాలెండర్ ను శుక్రవారం జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్కు ల్యాబ్ టెక్నీషియన్ సమస్యలను విన్నవించారు. అసోసియేషన్ అధ్యక్షులు గుండెపోగు నరేష్, ట్రెజరరీ వంకాయల నవీన్, వైస్ ప్రెసిడెంట్ వినయ్ కుమార్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ప్రతి దశలో తోడ్పాటు అందించాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తే కఠిన చర్యలు

## ఇందిరమ్మ ఇండ్లపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలి

## ప్రతి మండలంలో ఇసుక డంప్ ఏర్పాటుకు చర్యలు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం, ఫిబ్రవరి 21, ప్రభాత వార్త :



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు ప్రతి దశలో తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇల్లు గృహ నిర్మాణ పథకం (నిర్మాణం)పై ఖమ్మం, పాలేరు, మధిర నియోజకవర్గాల మండల, గ్రామ పంచాయితీ స్థాయి అధికారులతో పాటు మండల ప్రత్యేక అధికారులకు అందించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ప్రజల జీవన విధానంలో అద్భుతమైన మార్పులు తీసుకొని రావచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అర్హులకు ఇళ్లు అందేలా చూడాలని, అలాగే వీటి నిర్మాణంపై ప్రతి ఒక్కరికి సంపూర్ణ అవగాహన ఉండాలని అన్నారు. గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా మరోసారి వెరిఫై చేయడం జరుగుతుందని అన్నారు. అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు చేరవద్దని, తప్పులు ఏమైనా జరిగితే ముందుగానే చెప్పాలని, ప్రతి దరఖాస్తును ఎవరు వెరిఫై చేస్తున్నారు వివరాలు పక్కాగా రికార్డులలో ఉంటాయని, అనర్హులను అర్హులుగా చూపి ఇండ్లు మంజూరైనట్లు తేలితే చాలా కఠినంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. జనవరి 26న ప్రతి మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో లాంఛనంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించామని అన్నారు. సొంత జాగా ఉండి ఇల్లు లేని వారు, జాగా ఇండ్లు రెండు లేని వారు, ఆర్.సి.సి. రూఫ్ తో ఉన్నవారు వివరాలతో ఎల్1, ఎల్2, ఎల్3 లుగా మూడు జాబితాలపై అధికారులు పూర్తి అవగాహన కల్గి ఉండాలన్నారు. విడతల వారీగా ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మించాలనేదే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. అత్యంత పేదలకు, ఇండ్లు లేని, స్వంత స్థలం ఉన్నవారికి మొదటి విడతలో ఇండ్లు అందించడం జరుగుతుందని అన్నారు. ప్రజలతో మాట్లాడే సమయంలో అధికారులు ప్రభుత్వ ఉద్దేశాన్ని తెలియపర్చాలన్నారు. భూమి పూజ నుంచి గృహప్రవేశం వరకు ఇంటి నిర్మాణంలో ప్రతి అడుగులో లబ్ధిదారులకు మనం తోడ్పాటు అందజేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో ఇంటారాక్ట్ అవుతూ, ప్రతి దశ నిర్మాణంలో సామాగ్రి ధరలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. పేదలను ఎంపిక చేస్తున్న నేపథ్యంలో ఇంటి నిర్మాణం 5 లక్షలు దాటితే పూర్తి చేయడం లబ్ధిదారులకు కష్టం అవుతుందని, ప్రతి దశలో తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఇండ్లు ఎలా కట్టాలో సలహాలు, సూచనలు అందజేయాలని, ఇండ్లు నాణ్యతగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కూడా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుకను ప్రతి మండల కేంద్రానికి తీసుకుని వచ్చే బాధ్యత జిల్లా యంత్రాంగం తీసుకుంటుందని, మండల కేంద్రం నుంచి లబ్ధిదారులకు అందేలా అధికారులు చూడాలని అన్నారు. మండల కేంద్రంలో పెట్టే ఇసుక డంప్ దుర్వినియోగం కాకుండా చూసుకోవాలని అన్నారు. సిమెంట్ కూడా ఇందిరమ్మ లబ్ధిదారులకు తక్కువ ధరకు సరఫరా చేసేందుకు ప్రయత్నిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మండలాల్లో ఎంపిక చేసిన గ్రామాల్లో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు గ్రౌండ్ చేయాలని, రెండు వారాలలో ఇంటి బేస్మెంట్ పనులు పూర్తి అయ్యేలా చూడాలని, బేస్మెంట్ పూర్తయితే లక్ష రూపాయలు విడుదల అవుతాయని అన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి మొదటి విడత ప్రభుత్వ సహాయం వచ్చే వరకు పెట్టుబడి లేని లబ్ధిదారులకు స్వశక్తి మహిళా సంఘాల రుణాలు అందించడానికి గల అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. శిక్షణ పొందిన అధికారులతో మండల స్థాయిలో మేస్త్రీలకు తక్కువ ఖర్చుతో ఇంటి నిర్మాణంపై శిక్షణ అందిస్తామని అన్నారు. ప్రతి మండల కేంద్రంలో మోడల్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మిస్తున్నామని, అది ఎలా కడ్తున్నారో పంచాయతీ కార్యదర్శులు క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తూ గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి సోమవారం పంచాయతీ కార్యదర్శులు మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ ను పరిశీలించాలని అన్నారు. సొంత ఇల్లు ఉంటే ప్రజలకు ధైర్యం పెరుగుతుందని, వ్యాపారాలు పెరుగుతాయని, ఆడపిల్లలను చదివిస్తారని, కుటుంబాలలో మంచి మార్పులు వస్తాయని, పేదవాని ఇంటి కల సాకారం చేసే అవకాశం మనకు వచ్చిందని, ఈ అద్భుత అవకాశాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ శిక్షణా సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, డిపిఓ ఆశాలత, హౌజింగ్ పిడి శ్రీనివాసరావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ బాలుర వసతి గృహాన్ని రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

## విద్యార్థులతో కలిసి రాత్రి బస

బూర్గంపహాడ్, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:



బూర్గం పహాడ్ మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని శుక్రవారం రాత్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులతో కలిసి రాత్రి బస చేశారు. వసతి గృహం లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని రికార్డులు పరిశీలించారు. విద్యార్థులకు వండిన భోజనాన్ని పరిశీలించారు. టీచర్స్, మెస్ కమిటీతో భోజనం ఎలా ఉంటుందని అడిగి తెలుసుకున్నారు. రోజూ వారీగా భోజనాన్ని ఎవరెవరు రుచి చూస్తున్నారని అడిగారు. అలాగే బియ్యం బస్తాలలో ఉన్న బియ్యాన్ని చూసి, బియ్యం స్టాక్ రిజిస్టర్ ను చెక్ చేశారు. బియ్యాన్ని ఎప్పుడెప్పుడు శుభ్రం చేస్తున్నారని వంట ఏజెన్సీ నిర్వాహకులను ప్రశ్నించారు. ఏ రోజుకారోజు బియ్యాన్ని శుభ్రం చేస్తామని వారు తెలిపారు. బియ్యంలో పురుగులేమీ రావడం లేదు కదా అని ఆరా తీశారు. రావడం లేదని నిర్వహకులు తెలిపారు. అలాగే నిల్వ ఉంచిన కూరగాయలను పరిశీలించారు. అనంతరం వసతి గృహంలో ప్రతి మరుగుదొడ్లను పరిశీలించి ప్రతిరోజు మరుగుదొడ్లను శుభ్రం చేయాలని ఆదేశించారు. మురుగునీరు నిలువ ఉండకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు .వసతి గృహంలో విద్యార్థులు నిద్రించేందుకు ఏర్పాటుచేసిన బెడ్స్ ను పరిశీలించి ఇంతమంది విద్యార్థులు నిద్రించడానికి ఈ బెడ్లు ఎలా సరిపోతాయి, మిగిలిన వారు క్రింద పడుకుంటున్నారా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్న, రాత్రి భోజనం, స్నాక్స్ అందిస్తూన్నారా అని ఆరా తీశారు. ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని విద్యార్థులకు సూచించారు. గదులలో తిరిగి చూశారు కిటికీలకు గ్రిల్స్ లేకపోవడంతో షెడ్యూల్ కులాల సంక్షేమ అధికారి అనసూయకు గ్రిల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అంతకముందు విద్యార్థుల స్టడీ అవర్ ను పరిశీలించారు. స్టడీ అవర్లో విద్యార్థులను గణితంలో పలు ప్రశ్నలు అడిగి బోర్డు మీద రాయించారు. ఎలాంటి ఆటలు ఆడుతారని వారి ఇష్టాలను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో మీరేం అవుతారని, మీ ఆశయం ఏమిటని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వ్యక్తిత్వ వికాసం పెంపొందించే మంచి మాటలు చెబుతూనే.. జీవిత లక్ష్యం ఏమిటని కుశల ప్రశ్నలను సంధించి విద్యార్థుల నుండి సమాధానాలు రాబట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి వత్తిడి లేకుండా చదవాలని సూచించారు. తక్కువ మార్కులు వచ్చే సబ్జెక్టుపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని తెలిపారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టంతో కాకుండా ఇష్టంగా చదవాలని, మానసిక ఒత్తిడికి గురికావొద్దని సూచించారు. పది ఫలితాలు విద్యార్థుల భవిష్యత్తుకు తొలిమెట్టు అని, భవిష్యత్ లక్ష్య సాధనకు దిక్సూచి అని తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే పరిశీలించి నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఎస్సీ సంక్షేమ అధికారి అనసూయ, హాస్టల్ వార్డెన్ ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.